


మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించవచ్చు. ప్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్.

https://www.sreechakranews.com

# శ్రీచక్ర



సంపుటి 11 | సంచిక 104 | కర్నూలు | మంగళవారం 26-05-2026

SREECHAKRA TELUGU DAILY

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi



# రతన్ టాటా హబ్ ద్వారా స్టార్టప్‌లకు ప్రోత్సాహం

వంద యూనికార్న్ సంస్థల ఏర్పాటు లక్ష్యం

విలేజ్ టూ గ్లోబల్ మా ప్రభుత్వ నినాదం

దేశ ఆర్థిక వ్యవస్థకు సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలలే ఊతం

విజయవాడ ఎంఎస్ఎంఈ గ్రోత్ సమ్మిట్ లో చంద్రబాబు



అమరావతి,మే25 (శ్రీచక్ర):రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా స్టార్టప్‌లను ప్రోత్సహిస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఏపీ నుంచి వంద యునికార్న్ సంస్థలు ఏర్పాటు చేయాలని తాము లక్ష్యంగా పెట్టుకున్నామని పేర్కొన్నారు. వచ్చేది నాలెడ్జ్ ఎకానమీ అని.. దీనిని అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. విలేజ్ టు గ్లోబల్ మార్కెట్ అనేది తమ ప్రభుత్వ నినాదమని ఉద్ఘాటించారు. ఒక పరిశ్రమ వ్యర్థాలు.. మరో పరిశ్రమకు ముడి సరుకుగా మారుతుందని వివరించారు. సర్క్యులర్ ఎకానమీ వ్యవస్థ, ఎంఎస్ఎంఈ ఎకో సిస్టమ్ తయారు కావాలని ఆకాంక్షించారు. సోమవారం విజయవాడలో ఎంఎస్ఎంఈ గ్రోత్ సమ్మిట్ – 2026 జరిగింది. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొని ప్రసంగించారు. దేశ ఆర్థిక వ్యవస్థకు సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈలు) వెన్నెముక అని సీఎం చంద్రబాబు అన్నారు. ఈ రంగం యువత కలలకు వేదికని చెప్పారు. విజయవాడలో నిర్వహించిన ఎంఎస్ఎంఈ గ్రోత్ సమిట్‌లో స్టాళ్లను సందర్శించి, స్టార్టప్ సంస్థలు తయారు చేసిన ఉత్పత్తులను పరిశీలించారు. అనంతరం 38 పారిశ్రామిక పార్కులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వ్యవసాయం తర్వాత ఎక్కువమందికి ఉపాధి కల్పిస్తున్న రంగం ఎంఎస్ఎంఈ అని అన్నారు. మహిళా ఉత్పత్తులను ప్రపంచానికి పరిచయం చేసేది ఎంఎస్ఎంఈలే. ఇవి సరికొత్త ఆలోచనలకు వేదిక కావాలి. ఈ వేదిక ద్వారా అనేక ఒప్పందాలకు శ్రీకారం చుట్టాం. రాష్ట్రంలో కోటి ఎంఎస్ఎంఈలు ప్రారంభం కావాలి. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ప్రత్యేక రాయితీలు ఇస్తున్నాం. 175 ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేస్తున్నాం. రాష్ట్రంలో 550 ఇండస్ట్రియల్ పార్కులు ఉన్నాయి. నియోజకవర్గానికి ఒకటి చొప్పున 175 ఎంఎస్ఎంఈ పార్కులు వస్తున్నాయి. ఇవి సరికొత్త ఆలోచనలకు వేదికలు కావాలని చంద్రబాబు అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ పేరిట ఓ కళావేదికను ఇవాళ ప్రారంభించు కుని ఎంఎస్ఎంఈ సమ్మిట్ – 2026 నిర్వహిస్తున్నామని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. 4.4 ఎకరాల్లో 1.45 చదరపు అడుగుల స్థలంలో ఈ కన్వెన్షన్ సెంటర్ నిర్మించామని తెలిపారు. ఓ చిన్న ఆలోచనను పెద్ద పరిశ్రమగా మార్చే అవకాశం ఎంఎస్ఎంఈలకు మాత్రమే ఉందని ప్రస్తావించారు. దేశంలో వ్యవసాయం తర్వాత ఎక్కువ ఉద్యోగాలు కల్పిస్తున్న రంగం ఇదేనని చెప్పుకొచ్చారు. ఏపీలో వనరులు వినియోగిం చుకునేలా ఎంఎస్ఎంఈలకు అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు. ఎంఎస్ఎంఈ పాలసీతో పాటు ప్రైవేటు పారిశ్రామిక పార్కుల పాలసీలు తీసుకువచ్చామని సీఎం పేర్కొన్నారు. ఈ సమ్మిట్ ద్వారా స్టార్టప్‌లు, పారిశ్రామిక యూనిట్‌లు, నిపుణులు, బ్యాంకులు ఒకే వేదికపైకి వచ్చాయని వివరించారు. వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్‌ప్రెన్యూర్ కింద పెద్ద ఎత్తున పారిశ్రామిక యూనిట్‌లు ఏర్పాటు కావాలని సూచించారు. రూ.500 కోట్ల మేర పారిశ్రామిక ప్రోత్సాహకాలు కూడా ఇప్పటికే విడుదల చేశామని చెప్పుకొచ్చారు. రూ.200 కోట్లతో క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ కూడా ప్రారంభిస్తున్నామని వివరించారు. ప్రతీ నియోజక వర్గంలో ఒక ఏంఎస్ఎంఈ పారిశ్రామిక పార్క్ ఏర్పాటు చేయాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందని సీఎం చంద్రబాబు తెలిపారు. ఇవాళ శంకుస్థాపన చేసిన 38 పార్కులతో పాటు వందపార్కులకు ఇప్పటికే శంకుస్థాపన చేశామని ప్రస్తావించారు. ఎలాంటి వివాదాలు లేకుండా ఈ పారిశ్రామిక పార్కులకు భూములు ఇచ్చిన రైతులకు ధన్యవాదాలు తెలిపారు. ప్రైవేటు పారిశ్రామిక పార్కులకు కూడా ఇన్సెంటివ్స్ ఇస్తామని స్పష్టం చేశారు. శ్రీసిటీ విజయవంతమైన పారిశ్రామిక పార్క్ అని చెప్పుకొచ్చారు. రూ.28 వేల కోట్ల కార్పస్ ఫండ్ డ్వాక్రా మహిళల సంఘాల వద్ద ఉందని తెలిపారు. ఈ ఏడాది 5 లక్షల మంది డ్వాక్రా సంఘాల మహిళలను ఎంటర్‌ప్రెన్యుర్లుగా మారుస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. కార్యక్రమంలో మంత్రులు టిజి భరత్, డోలా బాలవీరాంజనేయ స్వామి, శ్రీనివాస్, ఎంపి కేశినేని చిన్ని, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

# డైమండ్ హార్బర్‌లో బిజెపి అడుగు

గోదావరి పుష్కరాలకు 10కోట్ల మంది

అందుకు తగ్గట్లుగా ఏర్పాట్లు ఉండాలి

రాజమహేంద్రిలో అధికారులతో పవన్ సమీక్ష



రాజమండ్రి,మే25 (శ్రీచక్ర) గోదావరి పుష్కరాలకు సుమారు 10 కోట్ల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నామని, అందుకు తగిన విధంగా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశించారు. గోదావరి పుష్కరాల-2027 ఏర్పాట్లపై పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఈ క్రమంలో పుష్కరాల ఏర్పాట్లపై రాజమహేంద్రవరం కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం కీలక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు శాఖల అధికారులు, కూటమి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పనులు ఎలా జరుగుతున్నాయని అధికారులను అడిగి



డిప్యూటీ సీఎం తెలుసుకున్నారు. ఈ క్రమంలో అధికారులకు పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో అధికారుల పనితీరుపై డిప్యూటీ సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. ఏడాది వ్యవధిలో రూ.8,600 కోట్లతో చేపట్టాల్సిన పనులకు ఇంకా డీపీఆర్‌లు ఎందుకు సిద్ధం కాలేదని ప్రశ్నించారు. ఒకే సంవత్సరంలో 7 వేల పనులను ఎలా పూర్తి చేస్తారని నిలదీశారు. ముఖ్యంగా



పుష్కరాల నిర్వహణలో టూరిజం శాఖ నుంచి సరైన సన్నద్ధత ఎందుకు కనిపించడం లేదని మందలించారు. ఇష్టానుసారంగా ఖర్చు పెడదామని అనుకుంటే కేంద్రప్రభుత్వం నిధులు ఇవ్వదని స్పష్టం చేశారు. ప్రణాళికాబద్ధంగా, నాణ్యతతో పనులు చేయాలని దిశానిర్దేశర చేశారు. హడావిడిగా పాచిపోయిన సిమెంట్‌తో పనులు చేస్తే అవి కూలిపోతాయని హెచ్చరించారు. గత పుష్కరాల్లో జరిగిన తొక్కిసలాట వంటి ఘటనలు మళ్లీ జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని పవన్ కల్యాణ్ సూచించారు. గోదావరి పుష్కరాలు అంటే కేవలం రాజమండ్రికే పరిమితం కాదని, 6 జిల్లాల్లోని 274 పంచాయతీల్లో ఏర్పాట్లు చేయాల్సి ఉంటుందని పవన్ కల్యాణ్ తెలిపారు. అన్ని ప్రాంతాల్లో భక్తులకు సమాన సౌకర్యాలు కల్పించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. పుష్కరాల పనుల సన్నద్ధతపై రాష్ట్ర కేబినెట్‌లో చర్చిస్తామని వెల్లడించారు. కేంద్ర నిధుల కోసం ప్రధానమంత్రి నరేంద్రమోదీ వద్దకు వెళ్లే సమయంలో అన్నివిధాలుగా సిద్ధంగా ఉండాలని అధికారులకు సూచించారు.

# అట్టహాసంగా పద్మ పురస్కారాలు

పలువరికి అవార్డులు అందచేసిన రాష్ట్రపతి

కార్యక్రమంలో ప్రధాని మోడీ, అమిత్ షాల హాజరు






న్యూఢిల్లీ,మే25(శ్రీచక్ర) భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో సోమవారం పద్మ అవార్డుల ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. దేశంలోని వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన ప్రముఖులకు భారత ప్రభుత్వం.. దేశ అత్యున్నత పౌర పురస్కారాలైన పద్మవిభూషణ్, పద్మభూషణ్, పద్మశ్రీలను ప్రదానం చేసింది. ఈ ఏడాది మొత్తం 131 మందికి ఈ పురస్కారం దక్కగా.. వారిలో ఐదుగురు పద్మవిభూషణ్, 13 మంది పద్మభూషణ్, 113 మంది పద్మశ్రీలకు ఎంపికయ్యారు. తొలుత సోమవారం 60 మందికి ఈ పురస్కారాలు అందచేశారు. కార్యక్రమానికి ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్ షా తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణకు చెందిన ముగ్గురు ప్రముఖులు ఈ పురస్కారాల్ని అందుకోవడం రాష్ట్రానికి గర్వకారణంగా నిలుస్తోంది. వైద్య రంగంలో విశిష్ట సేవలందించిన ప్రముఖ వైద్యుడు జి.వెంకట్రావుకు, క్యాన్సర్ వైద్య సేవల్లో విశేష కృషి చేసిన డాక్టర్ పి.విజయ్ ఆనంద్ రెడ్డికి పద్మ గౌరవం లభించింది. అలాగే కూచిపూడి నృత్యకారిణి దీపికా రెడ్డికి పద్మ అవార్డు దక్కింది. అవార్డు గ్రహీతలను రాష్ట్రపతి అభినందిస్తూ.. దేశాభివృద్ధికి వివిధ రంగాల్లో వారు అందించిన సేవలు భావితరాలకు ఆదర్శమని పేర్కొన్నారు.

# శ్రీవారిని దర్శించుకున్న రామ్మోహన్ నాయుడు

స్వామి దర్శనం చేయించి తీర్థప్రసాలు అందచేత


తిరుమల,మే25 (శ్రీచక్ర) : తిరుమల వేంకటేశ్వరస్వామిని కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కుటుంబ సమేతంగా సోమవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీవారికి ప్రత్యేక పూజలు చేశారు. దర్శనం అనంతరం ఆలయ అధికారులు ఆయనకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆదివారం కాలినడకన ఆయన తిరుమలకు చేరుకున్నారు. ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు మాట్లాడారు. ప్రస్తుతం ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో భక్తులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తిరుమలకు వచ్చే భక్తులు తాగునీరు, ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక శ్రద్ధపెట్టాలని తెలిపారు. తిరుమలలో భక్తుల రద్దీ భారీగా పెరిగినా టీటీడీ చేపడుతున్న ఏర్పాట్లు అద్భుతంగా ఉన్నాయని కేంద్రమంత్రి ప్రశంసించారు. దర్శనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా టీటీడీ అధికారులు సమర్థవంతంగా సేవలు అందజేస్తున్నారని పేర్కొన్నారు. అన్ని వసతులు సమృద్ధిగా ఉండటంతో భక్తులు ఆనందంగా శ్రీవారిని దర్శించుకుంటు న్నారని తెలిపారు. తిరుమలలో భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం, టీటీడీ కలిసి కృషి చేస్తున్నాయని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.



# 123 మున్సిపాలిటీల్లో 14వందల కోట్లతో డ్రైనేజీలు

మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ వెల్లడి


నెల్లూరు,మే25 (శ్రీచక్ర) : ఏపీలోని 123 మున్సిపాల్టీల్లో రూ.14వందల కోట్లతో డ్రైనేజీ పనులు జరుగుతున్నా యని మంత్రి నారాయణ పేర్కొన్నారు. నెల్లూరు నగరంలో పలు మున్సిపల్ స్కూళ్లను దాతల సహకారంతో కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. హైబ్రిడ్ ద్వారా మహానాడు నిర్వహణకు ఏర్పాట్లు జరుగుతున్నా యని తెలిపారు. గతంలో మహానాడు మాదిరిగానే తీర్మానాలు, ఆమోదాలు ఉంటాయని చెప్పారు. కచ్చితంగా కార్యకర్తలకు మాట్లాడే అవకాశం ఉంటుందని అన్నారు. నెల్లూరులో మంత్రి నారాయణ పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి నారాయణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రక్తచరిత్ర ఎవరిదో ఏపీ



ప్రజలందరికీ తెలుసునని చెప్పుకొచ్చారు. జగన్ అండ్ కో అసత్యాలు మాట్లాడేస్తే జనం నమ్మరని అన్నారు. రక్తచరిత్ర తెలుసు కాబట్టే గత ఎన్నికల్లో వైసీపీని 11సీట్లకు ప్రజలు పరిమితం చేశారని.. ఈ సారి జీరో తప్పదని హెచ్చరించారు. తమ ప్రభుత్వంపై కావాలని జగన్ అండ్ కో అసత్య ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. వైసీపీ హయాంలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు ఎందుకు వినియోగించలేదని ప్రశ్నించారు. చివరకు స్వచ్ఛభారత్ నిధులను కూడా వినియోగించలేదని ఆగ్రహించారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పారదర్శకంగా డీఎస్సీ పరీక్షలు నిర్వహించి, నిజాయతీగా పోస్టులు కేటాయించారని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వంపై జగన్ అండ్ కో విమర్శలు చేయడం దారుణమని దుయ్యబట్టారు.

# ఎన్‌టీఏ గుణపాఠం నేర్వకపోవడం విచారకరం..

నీట్ లీక్ కేసుపై సుప్రీం కోర్టు




న్యూ ఢిల్లీ, (శ్రీచక్ర) దేశవ్యాప్తంగా సంచలనం రేపిన నీట్ యూజీ-2026 ప్రశ్నపత్రం లీక్ కేసుపై విచారణ చేపట్టిన సుప్రీం కోర్టు.. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ)ని మందలించింది. నీట్ సహా ఇతర ప్రవేశ పరీక్షలను నిర్వహించే కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన ఎన్‌టీఏకి వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం.. గతంలో జరిగిన నీట్ ప్రశ్నపత్రం లీక్ కేసుల నుంచి ఇప్పటివరకు ఎలాంటి గుణపాఠం నేర్చుకోకపోవడం విచారకరమని పేర్కొంది. ఈ విషయంలో కేంద్రం, సీబీఐకి నోటీసులు జారీ చేసింది. పర్యవేక్షణ, సంస్కరణ యంత్రాంగాలను ప్రస్తావిస్తూ.. వాటి అమలు ఏమైందో తెలియజేయాలని కూడా ఎన్‌టీఏను కోరింది. నీట్ యూజీ 2026 పరీక్షకు సంబంధించిన ప్రశ్నపత్రం లీక్ కావడంపై ఎన్‌టీఏకు వ్యతిరేకంగా ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా మెడికల్ అసోసియేషన్(ఈంఎఓం) సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది.

# సంపాదకీయం

## తెలుగు రాష్ట్రాల్లో సర్ సెగలు

దేశవ్యాప్తంగా పలు వివాదాలతో సంచలనం రేపుతున్న ఓటర్ల జాబితా ప్రక్షాళన 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) సెగ ఇక తెలుగు రాష్ట్రాలకు తాకనుంది. వేసవి కాలం ముగిసి తొలకరి రుతుపవనాలు ప్రవేశించే జూన్ నెలలో తెలంగాణలో 'సర్' వేడి మొదలుకానుంది. ఇప్పటికే దేశంలో రెండు దశల్లో ముగిసిన ఓటర్ల జాబితా ప్రక్షాళన తుది మూడో దశలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో సహా మొత్తం 16 రాష్ట్రాల్లో, 3 కేంద్ర పాలిత ప్రాంతాల్లో చేపట్టనున్నారు. మొదటి రెండు దశల్లో పశ్చిమబెంగాల్, అసోం, బీహార్, తమిళనాడు, కేరళ, రాష్ట్రాల్లో అక్కడి అసెంబ్లీ ఎన్నికల ముందు 'సర్' ప్రక్రియ నిర్వహించడంతో ఎన్నికల్లో కీలకాంశంగా మారింది. ఇప్పుడు తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు చాలా కాలం ఉన్నా రాష్ట్రంలో 'సర్' రాజకీయ వేడి పుట్టించింది. స్వయం ప్రతిపత్తి సంస్థ అయిన ఎన్నికల సంఘం ఎలాంటి విమర్శలు ఎదుర్కోకుండా నిష్పక్షపాతంగా తెలంగాణలో 'సర్'ను విజయవంతంగా పూర్తిచేయాలని రాష్ట్ర ఓటర్లు కోరుకుంటున్నారు. కాలానుగుణంగా దేశంలో ఓటర్ల జాబితాను ప్రక్షాళించాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉంది. దేశంలో ఇంతకుముందు 195152, 1960, 1980, 1993, 1995, 2002 2004 సంవత్సరాల్లో దేశంలో 'సర్' ప్రక్రియ నిర్వహించారు. దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితాను సవరించారు. 2025 26లో భాగంగా తొలుత బీహార్‌లో, అనంతరం 12 రాష్ట్రాల్లో 'సర్' నిర్వహించి, ఇప్పుడు చివరగా 16 రాష్ట్రాల్లో, 3 కేంద్ర పాలిత ప్రాంతాల్లో 'సర్' చేపట్టేందుకు సిద్ధమైంది. ఓటర్ల జాబితాలో డూప్లికేట్, చనిపోయిన వారు, చిరునామా మారిన వారు, రెండు చోట్ల ఓట్లు ఉన్నావారు, అర్హత లేని వారి పేర్లను తొలగించి ప్రక్షాళన చేయడమే 'సర్' లక్ష్యమని ఎన్నికల సంఘం పదేపదే చెబుతున్నా దీనిపై దేశవ్యాప్తంగా తీవ్ర విమర్శలు వస్తున్నాయి. కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్‌డిఎ కూటమియేతర పార్టీలు మాత్రం 'సర్' ప్రక్రియను 'ఎంపిక చేసిన ప్రక్షాళన'గా విమర్శిస్తున్నాయి. దీనిపై పలు రాజకీయ పార్టీలు న్యాయస్థానాలను ఆశ్రయిస్తున్నాయి. 'సర్' ప్రక్రియ ఏ ఒక్క పార్టీకి అనుకూలంగా నిర్వహించడం లేదని నిరూపించుకోవాల్సిన బాధ్యత భారత ఎన్నికల సంఘంపైన ఉంది. ఓటర్ల జాబితా ప్రక్షాళన పూర్తిగా పారదర్శకంగా జరుగుతుందని ఎన్నికల సంఘం చెబుతున్నా తెలంగాణలో రాజకీయ పార్టీలు సందేహాలు వ్యక్తం చేస్తున్నాయి. రాష్ట్రంలో ప్రధాన రాజకీయ పార్టీలు ఎన్నికల సంఘం అధికారులను కలిసి తమ సందేహాలు, సూచనలు తెలియజేస్తున్నారు. పార్టీలు తమ నేతలను, కార్యకర్తలను 'సర్'పై జాగృతం చేశాయి. మొదటి రెండు దశ 'సర్' ప్రక్రియలో దాదాపు 7.2 కోట్ల ఓట్లు తొలగించబడ్డాయి. అదే సమయంలో సుమారు 2 కోట్ల మంది ఓటర్లను చేర్చారు. రాష్ట్రాలవారీగా పరిశీలిస్తే బీహార్‌లో 65 లక్షలు (8.3%), ఉత్తరప్రదేశ్‌లో 2.5 కోట్లు (13%), తమిళనాడులో 97.3 లక్షలు (14%), పశ్చిమబెంగాల్‌లో 90 లక్షలు (11%), గుజరాత్‌లో 70 లక్షలు (14.5%), మధ్యప్రదేశ్‌లో 34.25 లక్షలు (6%), రాజస్తాన్‌లో 31 లక్షలు (5.7 ౨), చత్తీస్‌గఢ్ లో 25 లక్షలు (11%) ఓట్లు 'సర్'లో తొలగించారు. మరోవైపు గోవా, లక్షద్వీప్, అండమాన్ నికోబార్‌లో పూర్తి గణాంకాలు వెల్లడి కాలేదు. సర్' ప్రక్రియ చేపట్టిన రాష్ట్రాల్లో ప్రధానంగా బీహార్, పశ్చిమబెంగాల్, ఉత్తరప్రదేశ్, తమిళనాడు, గుజరాత్, అసోంలో వివాదాలు రేగాయి. బీహార్‌లో మొదట కోటి వరకు ఓట్లు తొలగిస్తారనే ప్రచారం జరిగినా రాజకీయ దుమారం, న్యాయస్థానాల జోక్యంతో చివరికి 65 లక్షల ఓట్లు రద్దు అయ్యాయి. ఇటీవల జరిగిన పశ్చిమ బెంగాల్‌లో 'సర్' దేశవ్యాప్తంగా సంచలనం రేపింది. ఉన్నత న్యాయ స్థానం సుప్రీం కోర్టు పారదర్శకత కోసం న్యాయమూర్తులను పరిశీలకులుగా నియమించి ప్రజాస్వామ్యంపై భరోసా కలిగించింది. పలు సందర్భాల్లో ఎన్నికల సంఘానికి, రాష్ట్ర ప్రభుత్వానికి పలు సూచనలు, సలహాలు ఇచ్చింది. పశ్చిమబెంగాల్‌లో బిఎల్‌ఒలపై ఒత్తిడి పెరిగి దురదృష్టవశాత్తు కొంత మంది మరణించిన ఘటనలు కూడా జరిగాయి. అసెంబ్లీ ఎన్నికల ముగిసిన తర్వాత కూడా ఇంకా పశ్చిమ బెంగాల్‌లో ఓటర్ల తొలగింపు కేసులు న్యాయస్థానాల్లో ఉన్నాయి. తమిళనాడులో నాడు అధికారంలో ఉన్న డిఎంకె 97 లక్షల ఓట్ల తొలగింపుపై ఎన్నికల సంఘాన్ని తప్పుపట్టింది. అసోంలో అక్రమ బంగ్లాదేశ్ వలసదారుల అంశంతో 'సర్' సున్నితంగా మార్చింది. పలు రాష్ట్రాల్లో 'సర్' వివాదాస్పదమైన నేపథ్యం లో తెలంగాణలో కూడా ఎలా జరుగుతుందో అదే ఆందోళన కలగడం సహజమే. తెలంగాణలో 'సర్' నిర్వహణలో భాగంగా 2026 జూన్ 25 నుంచి జులై 24 వరకు బిఎల్‌ఒలు రాష్ట్రవ్యాప్తంగా ఇంటింటికీ తిరిగి ఓటర్ల వివరాలను ధ్రువీకరించనున్నారు. జులై 31న ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల చేసి, ఆగస్టు 30 వరకు అభ్యంతరాలు స్వీకరిస్తారు. తుది జాబితా అక్టోబర్ 1 లేదా అక్టోబర్ 10న విడుదల చేసే అవకాశముంది. రాష్ట్రంలో ఇప్పటికే ర్యాండవ్? మ్యాపింగ్ చేపట్టారు. 2002 ఓటర్ల జాబితాతో సరిపోలుస్తూ మ్యాపింగ్ నిర్వహిస్తున్నారు. తెలంగాణలో ప్రస్తుతం 3.32 కోట్ల మంది ఓటర్లుండగా ఇప్పటివరకు జరిగిన మ్యాపింగ్ ఆధారంగా 50 లక్షలకుపైగా ఓటర్లు తగ్గవచ్చనే అంచనాలున్నాయి. ఎన్నికల సంఘం రూపొందించిన 'డెమోగ్రఫీ సిమిలర్ ఎంట్రీస్' సాఫ్ట్‌వేర్‌తో బోగస్, డూప్లికేట్, రెండు చోట్ల ఉండే ఓట్లు తొలగించే వీలుంది. ప్రధానంగా గ్రేటర్ శివార్లలో, కొత్త కాలనీల్లో భారీగా ఓట్లు తొలగించడం, జోడించడం జరిగే అవకాశాలున్నాయి. బిఎల్‌ఒలు, ఎన్యూమరేటర్లు రెండు మూడు సార్లు వచ్చి మరీ తనిఖీలు చేసిన తర్వాతనే తుది జాబితాను రూపొందిస్తారు. ఓటరు రిసిప్ట్ కాపీని డిజిటల్ రికార్డులో భద్రపరుస్తారు. ఓటర్లు 11 రకాల గుర్తింపు కార్డులలో ఏదో ఒకటి తమ రుజువుగా చూపించవచ్చని ఎన్నికల సంఘం ప్రకటించింది ప్రధానంగా గ్రేటర్ హైదరాబాద్‌లో 'సర్'లో కేంద్రబిందువుగా మారే అవకాశాలున్నాయి.

## యాళ్లూరులో రూ.16.40 కోట్లతో ఎంఎస్ఎంఈ పార్క్‌కు శంకుస్థాపన చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**"ఒక కుటుంబం - ఒక పారిశ్రామికవేత్త" లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు**

**గ్రామీణ యువతకు ఉపాధి, స్వయం ఉపాధికి ఎంఎస్ఎంఈ పార్క్‌లు దిక్సూచి**

**యాల్లూరులో 37 పారిశ్రామిక ప్లాట్ల అభివృద్ధికి చర్యలుx పరిశ్రమల అభివృద్ధితోనే జిల్లా జీడీపీ వృద్ధి సాధ్యం**







నంద్యాల, మే 25 (శ్రీచక్ర): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 175 ఎంఎస్ఎంఈ ఇండస్ట్రియల్ పార్కుల ఏర్పాటు లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. సోమవారం గోస్పాడు మండలం యాళ్లూరు గ్రామంలో రూ.16.40 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న నూతన ఎంఎస్ఎంఈ పార్కుకు రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 175 ఎంఎస్ఎంఈ ఇండస్ట్రియల్ పార్కుల ఏర్పాటు లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ''ఒక అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక ఎంఎస్ఎంఈ పార్క్'' కార్యక్రమంలో భాగంగా, "ఒక కుటుంబం – ఒక పారిశ్రామికవేత్త" అనే సంకల్పంతో గ్రామీణ ప్రాంతాల్లో పారిశ్రామికాభివృద్ధికి బాటలు వేస్తోందని మంత్రి తెలిపారు. స్థానిక యువతకు స్వగ్రామాల పరిసరాల్లోనే ఉపాధి అవకాశాలు కల్పించడం, యువ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడం ఈ పథకం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఏపీఐఐసీ ఆధ్వర్యంలో పార్క్‌కు అవసరమైన అన్ని మౌలిక వసతులను వేగవంతంగా పూర్తి చేసి, పరిశ్రమల స్థాపనకు అనుకూలంగా ప్లాట్లను సిద్ధం చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ పార్క్ ద్వారా గోస్పాడు మండలంతో పాటు పరిసర ప్రాంతాల్లో పారిశ్రామిక వాతావరణం ఏర్పడి, స్థానిక ఆర్థికాభివృద్ధికి ఊతం లభిస్తుందని తెలిపారు.జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, "One Family - One Entrepreneur లక్ష్యంతో ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్కుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. చిన్న, సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమలకు ప్రోత్సాహం అందించడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి, ఆదాయ అవకాశాలు పెంపొందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. యాళ్లూరులో 9 ఎకరాల భూమిలో ంఖఎఎఅ ఆధ్వర్యంలో పార్క్‌ను అభివృద్ధి చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇందులో రోడ్లు, డ్రెయిన్లు, తాగునీరు, విద్యుత్ తదితర మౌలిక వసతులతో పాటు పరిశ్రమల స్థాపనకు అనువైన సమగ్ర వసతులు కల్పించనున్నట్లు చెప్పారు. సుమారు రూ.16.40 కోట్ల వ్యయంతో అభివృద్ధి చేయనున్న ఈ పార్క్‌లో 37 పారిశ్రామిక ప్లాట్లు అందుబాటులోకి రానున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే జిల్లాలో డోన్, నందికొట్కూరు, బనగానపల్లి, ఆళ్లగడ్డ నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులు అభివృద్ధి దశలో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. నంద్యాల జిల్లా ఆదాయంలో 42 శాతం వ్యవసాయ రంగం ద్వారా, మరో 40 శాతం సేవారంగం ద్వారా లభిస్తోందని పేర్కొన్నారు. అయితే పరిశ్రమల రంగం ద్వారా కేవలం 19 శాతం మాత్రమే ఆదాయం వస్తోందని తెలిపారు. పరిశ్రమల అభివృద్ధి ద్వారానే జిల్లా జీడీపీ పెరిగి రాష్ట్రంలో ముందంజలో నిలిచే అవకాశం ఉంటుందని వివరించారు. అరటి, చిరుధాన్యాలు, పత్తి, మిర్చి వంటి పంటలు అధికంగా పండే ఈ ప్రాంతంలో వ్యవసాయ ఆధారిత పరిశ్రమలకు విస్తృత అవకాశాలు ఉన్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ ఎంఎస్ఎంఈ పార్క్ రైతులు, యువత, స్థానిక పారిశ్రామికవేత్తలకు ఎంతో మేలు చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నంద్యాల జిల్లాలో అభివృద్ధి చెందుతున్న ఎంఎస్ఎంఈ పార్కులు: నందికొట్కూరు నియోజకవర్గం: తంగడంచ గ్రామం – 50 ఎకరాలు (241 ప్లాట్లు) డోన్ నియోజకవర్గం: జగదుర్తి గ్రామం – 36.09 ఎకరాలు (38 ప్లాట్లు), బనగానపల్లె నియోజకవర్గం: ఇటిక్యాల గ్రామం – 59.97 ఎకరాలు (266 ప్లాట్లు, ఇప్పటికే 23 కేటాయింపులు), ఆళ్లగడ్డ నియోజకవర్గం: ఆర్.కృష్ణాపురం గ్రామం – 44.04 ఎకరాలు (228 ప్లాట్లు) అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత ఎంఎస్ఎంఈ పార్కుల స్థలాలను తనిఖీ చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ విశ్వనాథ్, యాళ్లూరు సొసైటీ చైర్మన్ గంగు వెంకటరెడ్డి, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ మధుసూదన్, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, గ్రామ ప్రజలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చుక్కల భూములు, 22ఏ సమస్యల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు

**ప్రజల భూ హక్కుల పరిరక్షణే ప్రభుత్వ లక్ష్యం : జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి**



నంద్యాల, మే 25 (శ్రీచక్ర): జిల్లాలో చుక్కల భూములు (ఆనీబిబివట ఒజీనిటబ) మరియు 22ఏ నిషేధిత జాబితాకు సంబంధించిన సమస్యలను పారదర్శకంగా, చట్టబద్ధంగా మరియు వేగవంతంగా పరిష్కరిస్తున్నామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్లో ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం 16 మందికి ల్యాండ్ ప్రొసీడింగ్స్ పత్రాలను కలెక్టర్, జాయింట్ కలెక్టర్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి రాజకుమారి మాట్లాడుతూ గతంలో 22ఏ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, ఆన్‌లైన్ మరియు ఆఫ్‌లైన్ ద్వారా అందిన దరఖాస్తులలో మొదటి విడతలో 111 దరఖాస్తులను పరిష్కరించినట్లు కలెక్టర్ తెలిపారు. సంబంధిత భూ యజమానులను పిలిపించి, వారి ల్యాండ్ ప్రొసీడింగ్స్ ఆధారంగా వెబ్‌ల్యాండ్ రికార్డులను సరిచేసి, అవసరమైన చోట ప్రభుత్వ భూమిగా నమోదైన వివరాలను పట్టా భూములుగా క్రమబద్ధీకరించి, 22ఏ నిషేధిత జాబితా నుండి తొలగించినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా రెండో విడతలో 56 దరఖాస్తులను పరిష్కరించి, మొదటి విడతలో అనుసరించిన విధానాన్నే అమలు చేస్తూ సంబంధిత రికార్డులను పూర్తిగా నవీకరించినట్లు తెలిపారు. కలెక్టర్ కార్యాలయం, ఆర్‌డీఓ, తహసిల్దార్ వెబ్‌ల్యాండ్ రికార్డుల్లో మార్పులు పూర్తి చేసి, జిల్లా రిజిస్ట్రార్‌కు సమాచారాన్ని పంపించి 22ఏ జాబితా నుండి తొలగింపు ప్రక్రియను పూర్తి చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. చుక్కల భూముల సమస్యలపై మాట్లాడుతూ, 22ఏ జాబితాలో ఉన్న భూమి ప్రభుత్వ భూమి కాదని, రహదారి లేదా పోరంబోకు కాదని నిర్ధారణ అయిన తర్వాతే నిషేధిత జాబితా నుండి తొలగింపు చేపడతామని కలెక్టర్ తెలిపారు. 2017 చుక్కల భూముల చట్టం ప్రకారం, సంబంధిత భూమి 2005 సంవత్సరం నుంచే దరఖాస్తుదారుడి ఆధీనంలో ఉన్నట్లు నిరూపించాల్సి ఉంటుందని, ఇందుకు తప్పనిసరిగా దరఖాస్తు సమర్పించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. నంద్యాల జిల్లా భూ రికార్డుల చరిత్రను వివరిస్తూ, బ్రిటిష్ కాలంలో 1927లో రూపొందించిన సెటిల్‌మెంట్ రిజిస్టర్‌లో అనేక పట్టా భూములు పొరపాటున "జీడీ" (ఉనీలవతీనిఎవనిబి ఆతీఎ)గా నమోదు చేయబడి పక్కన చుక్కలు పెట్టబడినట్లు తెలిపారు. అయితే "జీపీ" (ఉనీలవతీనిఎవనిబి ఖనీతీజీఎఎనీనివ)గా నమోదైన భూములు మాత్రం ఖచ్చితంగా ప్రభుత్వ భూములేనని వివరించారు. దరఖాస్తుల పరిశీలన కోసం జిల్లా స్థాయిలో ప్రత్యేక కమిటీ పనిచేస్తోందని, ఈ కమిటీలో జాయింట్ కలెక్టర్, సంబంధిత ఆర్‌డీఓ, తహసిల్దార్, ఏడీ సర్వే మరియు జిల్లా రిజిస్ట్రార్ సభ్యులుగా ఉంటారని కలెక్టర్ తెలిపారు. 2017 చట్టానికి ముందు 12 సంవత్సరాలపాటు భూమి ఆధీనంపై ట్రాన్సాక్షన్లు, లింక్ డాక్యుమెంట్లు తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించిన అనంతరం మాత్రమే ప్రొసీడింగ్స్ జారీ చేస్తున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రస్తుతం మరో 16 దరఖాస్తులను క్లియర్ చేసి ల్యాండ్ ప్రొసీడింగ్స్ పంపిణీ చేస్తున్నామన్నారు. గతంలో 111 మరియు 56 దరఖాస్తులను వేగంగా పరిష్కరించినట్లే, ప్రస్తుత దరఖాస్తులను కూడా రెండు, మూడు రోజుల్లో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రజల నుంచి ఎక్కువగా కుటుంబ ఆస్తి వివాదాలు, అన్నదమ్ముల మధ్య భూ పంపకాల సమస్యలు వస్తున్నాయని, ఇటువంటి సివిల్ వ్యవహారాల్లో రెవెన్యూ లేదా పోలీసు అధికారులు జోక్యం చేసుకోరాదని చట్టం స్పష్టం చేస్తోందన్నారు. భూ వివాదాల పరిష్కారానికి కుటుంబ సభ్యులు పరస్పర అవగాహనతో ముందుకు రావాలని, అవసరమైతే సివిల్ కోర్టును ఆశ్రయించాలని సూచించారు. ఇటీవల జరిగిన విచారణలో మూడు ఉమ్మడి కుటుంబాలకు చెందిన కేసులు వచ్చాయని, కుటుంబ సభ్యులంతా కలిసి ఆస్తిని ఒకరి పేరు మీద నమోదు చేయాలని కోరడం ఎంతో ఆనందాన్ని కలిగించిందని, జిల్లాలో ఇలాంటి సామరస్య వాతావరణం కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా చాగలమర్రి మండలం చక్రవర్తులపల్లె గ్రామానికి చెందిన జేసీ కే వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, తమ డాటెడ్ ల్యాండ్ సమస్య పరిష్కారానికి గతంలో ఎన్నో ప్రయత్నాలు చేసినప్పటికీ, జిల్లా అధికారుల ప్రత్యేక చొరవతో త్వరితగతిన క్రమబద్ధీకరణ పూర్తయిందని తెలిపారు. కలెక్టర్ జి. రాజకుమారి, జాయింట్ కలెక్టర్, ఆర్‌డీఓ, వీఆర్‌ఓలకు సభాముఖంగా కృతజ్ఞతలు తెలిపారు.

## బియాండ్ ఎస్ఎల్ఏకు వెళ్లకుండా అర్జీలను గడువులోగా పరిష్కరించాలి

**అర్జీల పరిష్కారంలో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలి జిల్లాలో రీఓపెన్ శాతాన్ని తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలి:జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



నంద్యాల, మే 25 (శ్రీచక్ర): ప్రజా సమస్యల పరిష్కారంలో భాగంగా ప్రజల నుంచి స్వీకరించే అర్జీలను బియాండ్ ఎస్ఎల్ఏకు వెళ్లకుండా నిర్ణీత గడువులోగా నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా జిల్లా నలుమూలల నుండి వచ్చిన అర్జీదారుల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, డీఆర్వో రాము నాయక్, పీజీఆర్ఎస్ నోడల్ అధికారి ఉమామహేశ్వరి, ఆర్డీఓలు తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన అర్జీలను చివరి నిమిషం వరకు పెండింగ్‌లో ఉంచకుండా, ఎప్పటికప్పుడు పరిశీలించి గడువులోగా పరిష్కరించాలని సూచించారు. చివరి సమయంలో అర్జీల పరిష్కారం చేపట్టడం వల్ల నాణ్యత తగ్గే అవకాశముందని పేర్కొన్నారు. అందువల్ల జిల్లాధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించి సమర్థవంతమైన పరిష్కార చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బియాండ్ ఎస్ఎల్ఏ పరిధిలో అర్జీలను పరిష్కరించిన శాఖల అధికారులను కలెక్టర్ వివరణ కోరారు. జిల్లాలో ఇప్పటివరకు మొత్తం 61,530 అర్జీలు స్వీకరించగా, అందులో 4,214 అర్జీలు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. వాటిని కూడా త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఇంకా పరిశీలించని 128 అర్జీలను వెంటనే ఓపెన్ చేసి పరిశీలించాలని ఆదేశించారు. రీఓపెన్ అర్జీల విషయానికొస్తే మొత్తం 5,310 అర్జీలు రీఓపెన్ కాగా, అందులో 5,113 అర్జీలను పరిష్కరించారని, ఇంకా 197 అర్జీలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. వాటిని వారం రోజుల్లోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం జిల్లాలో రీఓపెన్ శాతం 9.26 శాతంగా ఉందని, దాన్ని 5 శాతానికి తగ్గించేలా కృషి చేయాలని సూచించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో భాగంగా అర్జీదారులతో సంబంధిత శాఖ అధికారులు చరవాణి ద్వారా మాట్లాడి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఇప్పటికే ఆదేశించినప్పటికీ, విద్యుత్ శాఖ, పౌర సరఫరాల శాఖ, మున్సిపల్ శాఖ, పంచాయతీరాజ్ శాఖ, పోలీసు శాఖ, రెవెన్యూ శాఖ, సెర్ప్, టిడ్కో, దేవాదాయ శాఖ, అటవీ శాఖ, రిజిస్ట్రేషన్ శాఖ, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ తదితర శాఖలు ఇప్పటివరకు నివేదికలు సమర్పించలేదని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. వెంటనే అవసరమైన చర్యలు తీసుకుని నివేదికలు అందజేయాలని ఆదేశించారు. వన్ మంత్ – ఫోర్ విజిట్" కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ స్థాయిలో ప్రజా సమస్యలను సమగ్రంగా పరిష్కరించేందుకు ఆళ్లగడ్డలో రెండు విడతలుగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించినట్లు కలెక్టర్ తెలిపారు. మొదటి విడతలో 578 దరఖాస్తులు, రెండవ విడతలో 561 దరఖాస్తులు స్వీకరించామని, వాటిని నాణ్యతతో పరిశీలించి పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు.××రెవెన్యూ క్లినిక్స్ ద్వారా 153 అర్జీల స్వీకరణభూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రెవెన్యూ క్లినిక్స్ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నాయని కలెక్టర్ తెలిపారు. ఈ క్లినిక్స్ ద్వారా భూ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వేగవంతంగా పరిష్కరించే అవకాశం కలుగుతోందన్నారు. రెవెన్యూ క్లినిక్స్ ద్వారా మొత్తం 153 దరఖాస్తులు స్వీకరించగా, అందులో రెవెన్యూ మరియు గ్రామ/వార్డు సచివాలయ సేవలకు సంబంధించినవి 5, అడంగల్ సవరణలకు సంబంధించినవి 18, చుక్కల భూముల క్రమబద్ధీకరణ మరియు 22-ఎ భూములకు సంబంధించినవి 39, అసైన్డ్ భూములు మరియు భూ ఆక్రమణలకు సంబంధించినవి 27, రెవెన్యూ కోర్టు విచారణలు మరియు ఆర్ఓఆర్ అంశాలకు సంబంధించినవి 28, సర్వే మరియు రీ-సర్వేలకు సంబంధించినవి 30, దేవాదాయ మరియు వక్ఫ్ భూములకు సంబంధించినవి 6 దరఖాస్తులు ఉన్నాయని కలెక్టర్ వివరించారు. ×పీజీఆర్ఎస్ ద్వారా స్వీకరించిన సమస్యలు×1)బనగానపల్లె మండలం తమ్మడపల్లికి చెందిన ఎ. రంగన్న తనకు వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తు సమర్పించారు. 2)దొర్నిపాడు మండలం చాకరాజువేముల గ్రామానికి చెందిన ఎ. జమాలమ్మ తాను సాగు చేసిన జొన్న పంటను మార్క్‌ఫెడ్ కోరుతూ అర్జీ సమర్పించారు. 3)బనగానపల్లె మండలం టంగుటూరు గ్రామానికి చెందిన ఎం. పెద్ద సుబ్బారాయుడు తన అత్తకు చెందిన సర్వే నెం. 488లోని భూమిని ఇతరులు అక్రమంగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్నారని, దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.

# సమిష్టి కృషితో 'స్వచ్ఛ' నగరం-స్వచ్ఛతలో ప్రజల భాగస్వామ్యం అవసరం

## నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు



కర్నూలు, మే 25 (శ్రీచక్ర): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' కార్యక్రమం ద్వారా అత్యంత శుభ్రమైన నగరంగా కర్నూలును తీర్చిదిద్దేందుకు నగరపాలక యంత్రాంగం శ్రమిస్తుందని, నగర ప్రజలు తమ వంతు సహకారం అందిస్తేనే అది సాధ్యమవుతుందని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు అన్నారు. సోమవారం బి.క్యాంపు సిల్వర్ జూబ్లీ కళాశాల వద్ద ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాదచారులతో కలిసి కమిషనర్ రహదారులపై స్వచ్ఛత పనులు నిర్వహించారు. ఆపరేషన్ క్లీన్ స్వీప్ లక్ష్యం, స్వచ్ఛత ఆవశ్యకతపై పాదచారులకు కమిషనర్ వివరించి చైతన్యపరిచారు. ప్రతి వ్యాపారి తప్పనిసరిగా డస్ట్‌బిన్ ఏర్పాటు చేసుకోవాలని దుకాణదారులకు సూచించారు. ప్రతి వాణిజ్య దుకాణం వద్ద డస్ట్‌బిన్ ఉండేలా శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నెలరోజులపాటు ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ఇందులో భాగంగా నగరంలో ఎల్లో, రెడ్ పాయింట్లు, చెత్త పోగులు ఉండే సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి పూర్తిగా శుభ్రం చేస్తామన్నారు. నగరపాలక అధికారుల నుంచి పారిశుధ్య కార్మికుల వరకు ఘన వ్యర్థాల నిర్వహణపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్-2026లో కర్నూలు నగరం అగ్రస్థానంలో ర్యాంకు సాధించేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. నగరం పరిశుభ్రంగా ఉండాలంటే పారిశుధ్య సిబ్బందితో పాటు ప్రజలు, స్వచ్ఛంద సంస్థల సహకారం అవసరమన్నారు. కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం. రఘు, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ రమేష్, నగరపాలక రిటైర్డ్ మేనేజర్ ఎన్. చిన్నరాముడు, లలితా కళా సమితి అధ్యక్షుడు పత్తి ఓబులయ్య తదితరులు పాల్గొన్నారు.

# క్రమ-శిక్షణ లేని సేవలతో ప్రయోజనం శూన్యం

## ఉద్యోగ విధుల్లో బాధ్యతారాహిత్యం పనికిరాదు

## నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు



కర్నూలు, మే 25 (శ్రీచక్ర): ప్రభుత్వ ఉద్యోగం పొందాక క్రమశిక్షణ లేకుండా అందించే సేవలతో ప్రయోజనం ఉండదని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు పేర్కొన్నారు. సోమవారం చెక్‌పోస్ట్, రాజ్‌విహార్, పెద్దపాడు ప్రాంతాల్లో కమిషనర్ పారిశుధ్య పనులను పరిశీలించారు. స్థానిక వై. జంక్షన్ వద్ద చెత్తతో నిండిన డస్ట్‌బిన్‌లు, పుష్‌కార్టులు ఉండటంతో ఆరా తీశారు. కాంపాక్టర్ డ్రైవర్ విధుల్లో క్రమశిక్షణ లేదని, ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని కమిషనర్ దృష్టికి సంబంధిత శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ తీసుకువచ్చారు. దీంతో అసహనం వ్యక్తం చేసిన కమిషనర్, వెంటనే డ్రైవర్‌ను బదిలీ చేయాలని ఆదేశించారు. చెత్తా తరలింపు జరగకపోతే పారిశుధ్య పనులు సజావుగా ఎలా జరుగుతాయని ప్రశ్నించారు. పారిశుధ్యం లోపించే పరిస్థితి ఏర్పడినప్పుడు ఇతర శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ల సహాయం తీసుకోవాలని, ప్రత్యామ్నాయ మార్గాలను సిద్ధం చేసుకోవాలన్నారు. సిబ్బందిపై నియంత్రణ పెట్టలేకపోతే పైఅధికారులకు ఫిర్యాదు చేయాలని, బాధ్యతారాహిత్యంగా పనిచేయొద్దని హితవు పలికారు. అలాగే పెద్దపాడు పలు వీధుల్లో పారిశుధ్య పనులను పరిశీలించారు. ప్రధాన రహదారి ఇరువైపులా, వీధుల్లోని ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలు, అపరిశుభ్రత ఉండటంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. వెంటనే స్వచ్ఛత పనులు చేపట్టాలని, వారం తర్వాత మళ్లీ వస్తానని, పరిస్థితి మారకపోతే చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. అనంతరం ఇటీవల రాష్ట్ర మంత్రి టీ.జీ. భరత్ గుప్తా సమావేశంలో ఇచ్చిన ఆదేశాల మేరకు విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటుకు స్థలం కేటాయించేందుకు అశోక్‌నగర్ పంప్ హౌస్, పున్నమి హోటల్ వెనుక ఉన్న మున్సిపల్ స్థలాలను కమిషనర్ పరిశీలించారు. వీలైనంత త్వరగా అనువైన స్థలం కేటాయించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం. రఘు, ఎస్‌ఈ రమణమూర్తి, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ షాలిబాష తదితరులు పాల్గొన్నారు.

# సుందరీకరణ విధ్వంసకులపై ఉదాసీనత తగదు

## బాధ్యులపై భారీ జరిమానాలు విధించండి - నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు






కర్నూలు, మే 25 (శ్రీచక్ర): నగరాన్ని అందంగా, సుందరంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంగా లక్షల రూపాయల ప్రజాధనంతో చేపడుతున్న సుందరీకరణ పనులపై పోస్టర్లు, బ్యానర్లు అతికించి పాడు చేసే వారిపై ఉదాసీన వైఖరి ప్రదర్శించవద్దని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు అధికారులను ఆదేశించారు. బళ్ళారి చౌరస్తా వద్ద ఇటీవల జాతీయ రహదారి రిటైనింగ్ వాల్‌పై రంగులు వేసి అందంగా తీర్చిదిద్దగా, కొందరు పోస్టర్లు అతికించి పాడు చేశారు. అలాగే డివైడర్లకు పోస్టర్లు అతికించి అపరిశుభ్రంగా మార్చారు. సోమవారం సదరు ప్రాంతాలను సందర్శించిన కమిషనర్, సంబంధిత వ్యక్తులకు కాల్ చేసి ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే వాటిని తొలగించాలని, లేకపోతే మున్సిపల్ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. బ్యానర్లు, పోస్టర్లు అతికించే వారిపై ఎలాంటి ఉదాసీన వైఖరి తగదని, కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. భారీ జరిమానాలు విధించడంతోపాటు అవసరమైతే కేసులు సైతం నమోదు చేయాలని ఆదేశించారు. ఫ్లెక్సీల ప్రింటింగ్ నిర్వాహకులు, బ్యానర్లు అతికించే వారితో త్వరలో సమావేశం నిర్వహించాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న అన్న క్యాంటీన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్వచ్ఛత పనులకు ఆటంకం కలిగిస్తున్న సమస్యలను ఇంజనీరింగ్ విభాగ అధికారులతో సమన్వయం చేసుకుని పరిష్కరించుకోవాలని నోడల్ అధికారి, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్‌ను ఆదేశించారు.కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం. రఘు, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాషా, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ జిలానీ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ ఉద్యోగం కోసం డబ్బులు తీసుకొని మోసం

## విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్



కర్నూలు, మే, 25 (శ్రీచక్ర): కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంకు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీమాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 129 ఫిర్యాదులు వచ్చాయి.వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని 1) నా కోడలుకు గవర్నమెంట్ ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి రూ . 4 లక్షలు తీసుకొని మోసం చేసిన సి. బెలగల్ కు చెందిన ఎర్రన్న పై చర్యలు తీసుకోవాలని క్రిష్ణగిరి మండలం, ఆగవేలి గ్రామం కు చెందిన కె.లింగన్న ఫిర్యాదు చేశారు. 2) కర్నూలు చెందిన ఒక ప్రైవేటు హోమ్ లోన్ ఫైనాన్స్ కంపెనీ నుండి రూ. 6 లక్షలు గృహ రుణం తీసుకున్నాను. 72 నెలలు మాత్రమే కట్టాలని చెప్పారు. 60 నెలలు లోన్ కట్టాము. ఇంకా 204 నెలలు కట్టాలని మోసం చేస్తున్నారని చర్యలు తీసుకోవాలని కోడుమూరు కు చెందిన కర్ణ గోపాల్ ఫిర్యాదు చేశారు. 3) 30 ఏళ్లుగా జీవనోపాధిగా ఉన్న నా కూరగాయల బంకును ఆక్రమించుకున్న వ్యక్తి పై చర్యలు తీసుకోవాలని వెల్దుర్తి మండలం, రామళ్లకోట గ్రామానికి చెందిన రాములమ్మ ఫిర్యాదు చేశారు. 4)బ్రాహ్మణకోట్కూరు కు చెందిన గొల్ల నాగశేషులు ట్రాక్టర్ అద్దెకు తీసుకుని, అద్దె చెల్లిస్తానని చెప్పి 4 నెలల పాటు నెలకు రూ.20 వేలు చెల్లించారు. ట్రాక్టర్‌ను తిరిగి ఇవ్వకుండా, ట్రాక్టర్ తో పాటు కనిపించకుండా ఎక్కడికో పరారయ్యారు. ఫోన్ స్విచ్ ఆఫ్ వస్తోంది. ఆచూకీ విషయం పై తగిన చర్యలు తీసుకోవాలని కర్నూలు, మారుతీనగర్‌కు చెందిన రామాంజనేయులు ఫిర్యాదు చేశారు. 5) ఇల్లు ఆక్రమించుకోవాలని ప్రయత్నం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కర్నూలు వన్ టౌన్ , గడ్డ వీధి కి చెందిన షేక్ మైమునా ఫిర్యాదు చేశారు. 6) నా తమ్ముడు మునిస్వామి నాకు తెలియకుండా 2 ఎకరాల పొలము, ఇల్లు అమ్ముకుని మోసం చేశాడని ఆలూరు మండలం, మొలగవల్లి గ్రామం కు చెందిన వెంకటలక్ష్మి ఫిర్యాదు చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో కర్నూలు మహిళా పీఎస్ డీఎస్పీ ఉపేంద్ర బాబు, సిఐలు రామయ్య నాయుడు, రామకృష్ణ పాల్గొన్నారు

# పోలకల్ లో ప్రారంభం కానున్న తితిదే ధార్మిక కార్యక్రమాలు



సి బెళగల్, మే 25 (శ్రీచక్ర): తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో సి. బెళగల్ మండలం, పోలకల్ గ్రామంలోని శ్రీకృష్ణ మందిరం నందు మంగళవారం నుండి శుక్రవారం వరకు ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్య నిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి తెలిపారు. ఇందుకు సంబంధించిన కరపత్రాలను స్థానిక భక్త సమాజంచే ఆవిష్కరింప చేశారు. మంగళవారం నుండి గురువారం వరకు సాయంత్రం 6-00 గం. నుండి మూడు రోజులపాటు కర్నూలు నగరానికి చెందిన ఈ. ఆర్. కె. వి. ప్రసాదరావుచే శ్రీమద్రామాయణం, మహాభారతం, భగవద్గీతలపై ప్రవచనాలు, స్థానిక భజన మండలిచే భజన కార్యక్రమాలు, శుక్రవారం సాయంత్రం 4.00 గం. నుండి గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ మందిరం అర్చకులు ఆవుల తిక్కన్న, జి. సోమప్ప, వై. వేంకటేశ్వర్లు, వై. శోభన్ బాబు, వై. శేఖర్, ఎ. దస్తగిరి, వై. గోపాల్, తపాల వెంకటేశ్, జె. సుంకన్న, డి. పరసురాముడు, డి. మల్లేశ్, బి. శ్రీనివాసులు, ఎ. చిన్నబసన్న, ఎ. పెద్దబసన్న తదితరులు పాల్గొన్నారు.




# ధ్యానంతో ఒత్తిడి దూరం - సేవల్లో మరింత సమర్థత

## ఒత్తిడి నివారణకు పోలీసులకు యోగా, ధ్యాన శిక్షణ



కర్నూలు, మే 25 (శ్రీచక్ర): రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనలతో, రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు, కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ పర్యవేక్షణలో పోలీసు అధికారులు, సిబ్బందికి మానసిక ఉల్లాసం, సంపూర్ణ ఆరోగ్యం కోసం మూడు రోజుల పాటు ప్రత్యేక హార్ట్‌ఫుల్‌నెస్ వారి ఆధ్వర్యంలో మెడిటేషన్ తరగతులు నిర్వహిస్తున్నారు. హార్ట్‌ఫుల్‌నెస్ ఇన్‌స్టిట్యూట్ సహకారంతో మే 25, 26, 27 తేదీల్లో పోలీసులకు ధ్యాన తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు.కర్నూలు రేంజ్ డీఐజీ కార్యాలయం, జిల్లా పోలీసు కార్యాలయం పరేడ్ మైదానంలో సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని యోగా ఆసనాలు, ప్రాణాయామం, ధ్యాన సాధన చేశారు. హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థ ప్రతినిధులు మరియు ట్రైనర్లు సిబ్బందికి శ్వాసక్రియలు, ఏకాగ్రత పెంపొందించే సాధనలు, మానసిక ఒత్తిడిని తగ్గించే ధ్యాన విధానాలపై ప్రత్యేక శిక్షణ అందించారు.ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ ధ్యానం ద్వారా ఒత్తిడి తగ్గి ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించగలమని పోలీసు అధికారులు తెలిపారు.పోలీసు విధుల్లో ఎదురయ్యే ఒత్తిడి, మానసిక ఆందోళనలను తగ్గించేందుకు యోగా, ధ్యానం ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. క్రమం తప్పకుండా ధ్యానం చేయడం ద్వారా మానసిక ప్రశాంతత, శారీరక దృఢత్వం పెంపొందడంతో పాటు విధి నిర్వహణలో మరింత సమర్థత సాధించవచ్చని పేర్కొన్నారు. అలాగే దీర్ఘకాలిక వ్యాధులను నియంత్రించడంలో యోగా, ప్రాణాయామం కీలక పాత్ర పోషిస్తాయని, ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో వీటిని అలవాటు చేసుకోవాలని సూచించారు.డీఐజీ కార్యాలయనీ, జిల్లా పోలీస్ కార్యాలయం తో పాటు సిఐడి, ఏపీఎస్పీ రెండో బెటాలియన్, వెల్దుర్తి, క్రిష్ణగిరి, ఆదోని, పత్తి కొండ, ఎమ్మిగనూరులలో పోలీసులకు హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థ ఆధ్వర్యంలో మెడిటేషన్ తరగతులు ఈ మూడు రోజులపాటు కొనసాగనున్నాయి.ఈ కార్యక్రమంలో ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్, మహిళా పీఎస్ డీఎస్పీ ఉపేంద్రబాబు, సీఐలు, ఆర్ఐలు, ఆర్ఎస్సైలు , డిఐజి, జిల్లా పోలీసు కార్యాలయం సిబ్బంది , హార్టఫుల్ నెస్ సంస్థ జిల్లా సమాన్వయకర్త (డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ )వెంకట రెడ్డి, ట్రైనర్ ల రవీంద్రనాథ్, వంశీ మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.


# అర్జీదారులు సంతృప్తి చెందేలా అర్జీలను నాణ్యతతో పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి



కర్నూలు, మే 25 (శ్రీచక్ర): అర్జీదారులు సంతృప్తి చెందేలా అర్జీలను నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం ప్రదర్శించవద్దని అధికారులను ఆదేశించారు. పీజీఆర్ఎస్ ద్వారా అందుతున్న అర్జీలపరిష్కారంలోఅధికారులుమరింత శ్రద్ధ, బాధ్యతతోవ్యవహరించాలని తెలిపారు. పిటిషనర్లకు అందించే ఎండార్స్ మెం ట్ స్పష్టంగా, అర్థమయ్యే విధంగా ఉండాలని సూచించారు. ఒకవేళ సమస్యను వెంటనే పరిష్కరించలేని పరిస్థితి ఉంటే, అందుకు గల కారణా లను కూడా పిటిషనర్లకు పూర్తిగా వివరించాలని ఆదేశించారు. ఫిర్యాదు అందిన వెంటనే సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి, పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. "రీ ఓపెన్" మరియు "ఇంప్రాపర్ రెడ్రెసల్" కేసుల శాతాన్ని పూర్తిగా తగ్గించేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎస్సీ కమిషన్ కు వచ్చిన అర్జీలపై వెంటనే యాక్షన్ టేకెన్ రిపోర్ట్ అందించాలని కలెక్టర్ జిల్లా అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకటనారాయణమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు శివప్రసాద్ రెడ్డి,రామసుబ్బయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సమగ్ర శిక్ష మండల అకౌంటెంట్ శ్రీనివాసులు కుటుంబానికి రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా అందజేత:జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి

కర్నూలు, మే, 25 (శ్రీచక్ర): ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన గోనెగండ్ల మండలానికి చెందిన సమగ్ర శిక్ష మండల అకౌంటెంట్ (అవుట్ సోర్సింగ్ ఉద్యోగి) శ్రీనివాసులు కుటుంబానికి ప్రభుత్వం మంజూరు చేసిన రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా చెక్ ను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో ఆయన భార్య మంజులకు అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... శ్రీనివాసులు అకాల మరణం ఎంతో బాధాకరమని పేర్కొన్నారు. ఈ విషాదాన్ని ప్రభుత్వం పరిగణించి, బాధిత కుటుంబానికి తక్షణ సహాయంగా ఎక్స్‌గ్రేషియా మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని, కుటుంబ సభ్యులు ధైర్యంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడిన కలెక్టర్ వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ప్రభుత్వం నుంచి లభించే ఇతర సంక్షేమ పథకాలు అందేలా సంబంధిత అధికారులు దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సర్వ శిక్ష అభియాన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ లోక్ రాజు, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



## పరిపూర్ణ వ్యక్తిత్వ నిర్మాణం భగవద్గీతతోనే సాధ్యం ఇస్కాన్ ధర్మ ప్రచారకులు శ్రీ నిత్యతృప్తదాస్ స్వామీజీ






సంజామల, మే 25 (శ్రీచక్ర): భగవద్గీత మనిషి జీవితాన్ని కేవలం ఆధ్యాత్మికంగా మాత్రమే కాకుండా, మానసికంగా, నైతికంగా, సామాజికంగా, కార్యదీక్షతో కూడిన సంపూర్ణ జీవన విధానంగా తీర్చిదిద్దే మహాగ్రంథమని ఇస్కాన్ ధర్మ ప్రచారకులు శ్రీ నిత్యతృప్తదాస్ స్వామి అన్నారు. సంజామల మండలం, పేరుసోముల గ్రామంలో వెలసిన శ్రీ విష్ణుకంటి క్షేత్రం నందు శ్రీ రామ్మోహన్ స్వామి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భగవద్గీత ప్రవచన కార్యక్రమాలలో భాగంగా మొదటిరోజు గీత మనిషిలో ధైర్యాన్ని, కర్తవ్యనిష్ఠను, ఆత్మవిశ్వాసాన్ని, సమత్వబుద్ధిని, నియమశీలతను, సేవాభావాన్ని పెంపొందిస్తుందని అన్నారు. భగవద్గీత కేవలం పూజాగ్రంథం కాదని, అది మానవ నిర్మాణ శాస్త్రం, జీవన మార్గదర్శి, పరిపూర్ణ వ్యక్తిత్వ వికాసానికి అంతకు మించిన గ్రంథం మరొకటి లేదని అన్నారు. కార్యక్రమానికి ముందు పూజ్య శ్రీ శ్రీ కంబగిరి స్వామీజీ ఆశీః ప్రసంగం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## జగనన్న సియం కావాలంటే బిఎల్ఏలు నాయకులు, సమిష్టిగా కష్టపడాలి..

**సర్ సర్వేలో బిఎల్ఏ పాత్ర కీలకం.. యువతయే ప్రధాన భూమిక పోషించాలి.. బిఎల్ఏల సమావేశంలో ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి**





మంత్రాలయం, మే25, (శ్రీచక్ర) :2029 ఎన్నికల్లో జగనన్న సియం కావాలంటే రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన సర్వేలో బిఎల్ఏలు కీలక పాత్ర పోషించి,బిఎల్ఓల సమన్వయంతో నాయకులు, కార్యకర్తలు సమిష్టి కృషితో,ప్రతి యువత ఇందులో ప్రధాన భూమిక పోషించి,ఏ ఒక్కఓటు తొలగిపోకుండా చూసుకునే బాధ్యత మనందరిదని ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి అన్నారు.సోమవారం మంత్రాలయం మండలం రాంపురం రామలింగేశ్వర స్వామి కళ్యాణ మండపం నందు కర్నూలు పార్లమెంటు కో ఆర్డినేటర్ శ్రీనివాస రెడ్డి పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి బిఎల్ఏల సమావేశంకు ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,జూలై 14 వరకు పోలింగ్ కేంద్రాల్లో బిఎల్ఓలు ప్రతి ఇంటికి వెళ్లి వివరాలు సేకరించే క్రమంలో మన పార్టీ తరపున నియమించబడ్డ బిఎల్ఏల, నాయకులు,కార్యకర్తలు ఓటరు జాబితా నందు పేరు ఉందో లేదో చూసుకోవాలని, సెప్టెంబర్ నెలలో తుది జాబితా వెలువడిన తర్వాత మళ్లీ పేరు నమోదు చేసుకొనే అవకాశం ఉండదని ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడుల్లో ప్రవేశాలకు బడి పిలుస్తుంది



కోట : మే 25 (శ్రీ చక్ర):మండలం లో ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు పెంచేందుకు మండల విద్యాశాఖ అధికారి దారా.మస్తానయ్య బడి పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సోమవారం కోట మండలంలోని చెందోడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రవేశాల కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించి క్షేత్రస్థాయిలో పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.అదేవిధంగా ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు,అంగన్వాడీ టీచర్లు,స్థానికుల భాగస్వామ్యంతో ర్యాలీని చేపట్టారు.అదేవిధంగా అంగన్వాడి కేంద్రాల్లో ఐదేళ్లు పూర్తయిన పిల్లల్ని ప్రాథమిక పాఠశాలలోనూ, ప్రాథమిక పాఠశాలల్లో ఐదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులను ఉన్నత పాఠశాలలో చేర్పించాలని పలు సూచనలు, సలహాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ దారా. మస్తానయ్య,ప్రధానోపాధ్యాయులు ఝాన్సీ,ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్ కోమది,తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

## కడూరు సొసైటీ ఛైర్మన్ ఆధ్వర్యంలో యూరియా పంపిణీ

వరదయ్యపాలెం మే 25(శ్రీ చక్ర) వరదయ్య పాలెం మండలం పంటలు పండించి భారతదేశానికి వెన్నెముఖగా నిలిచే రైతన్నలకు అండగా నిలుస్తూ సబ్సిడీ అందించే మంచి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యనీలో వరదయ్య పాలెం రైతు అన్నలకు యూరియా అందిస్తున్న కడూరు సొసైటీ ఛైర్మన్ ఆణిముత్యం. నంద కిషోర్ రెడ్డి, వ్యవసాయ అధికారిణి గౌరీ, సొసైటీ డైరెక్టర్లు రవి రెడ్డి, రమేష్ చేతుల మీదుగాసుమారు 450 బస్తాలు పంపిణీ చేయడం అంతే కాకుండ రైతులకు సకాలంలో వ్యవసాయానికి కావలసిన ఋణ సహాయం కూడా సొసైటీ అందిస్తుంది కనుక రైతులు సద్వినియోగం చేసుకోవాలని సింగిల్ విండో ఛైర్మన్ నంద కిషోర్ రెడ్డి తెలిపారు



## శ్రీ లక్ష్మమ్మ గిరిజన కాలనీలో మురికి కాలువలకు మరమ్మత్తులు.., డ్రైనేజీ కాలువ పనులను పరిశీలిస్తున్న షేక్.జలీల్ అహ్మద్..,



కోట : మే 25 (శ్రీ చక్ర):గత ఎన్నో సంవత్సరాలుగా మురికి నీరు నిల్వ తో కాలనీవాసులు అవస్థలు పడేవారు.అయితే గూడూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ సహకారంతో తిరుపతి పార్లమెంట్ మైనార్టీ అధ్యక్షులు షేక్.జలీల్ అహ్మద్ చొరవ తీసుకొని యుద్ధ ప్రాతిపదికన శ్రీ లక్ష్మమ్మ గిరిజన కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ మరమ్మతులు మొదలుపెట్టారు.ఈ సందర్భంగా కోట బిట్ 3 ఎంపీటీసీ సభ్యులు శంషుద్దీన్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి కోట పట్టణంలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని ఇప్పటికే రెండు కోట్ల రూపాయలు వేరా రోడ్ల నిర్మాణం చేపట్టామని రాబోయే రోజుల్లో మరో 5 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు శ్రీకారం చుడతామని తెలిపారు.అదేవిధంగా ఆకుతోట వీధిలో కరెంటు సమస్య వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని కొన్ని కరెంటు స్తంభాలు ప్రమాదకరంగా ఎప్పటినుంచో ఉందని కరెంటు సిబ్బంది సహకారంతో కొత్త స్తంభాలు వేశామన్నారు.కోట పట్టణానికి కావలసిన అభివృద్ధి పనుల కోసం ఎమ్మెల్యే సునీల్ కుమార్ ఎంతో తోడ్పాటు అందిస్తున్నారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ కి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.ఇప్పటికే జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు జలీల్ అహ్మద్ ఆధ్వర్యంలో కోట పట్టణంలో శరవేగంగా పలు అభివృద్ధి కార్యక్రమాలు పూర్తయ్యాయని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కోట మండలం ప్రధాన కార్యదర్శి తిరుమల శెట్టి కోటేశ్వరరావు,కోట మండలం సోషల్ మీడియా అధ్యక్షులు మిజూరు మధుబాబు,కోట మండలం కోశాధికారి షేక్ అక్బర్ బాషా,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గూడూరు కిరణ్, బూత్ కన్వీనర్ సిద్ధపరెడ్డి కోటేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ గల విద్యార్థులను అభినందించిన సన్మానం ఎమ్మెల్యే ఆదిమూలం





వరదయ్యపాలెం మే 25(శ్రీ చక్ర) కే వీ బీపురం మండలంలో సత్యవేడుశాసనసభ్యులుకోనేటిఆదిమూలంపర్యటించారు కె.వి.బి.పురం మండలంలో జరిగిన బడి పిలుస్తోంది,మరియు మండలంలో పదవతరగతి పరీక్షలో అత్యున్నత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సన్మాన కార్యక్రమం జరిగింది ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం గారు మరియు జిల్లా విద్యాశాఖ అధికారి కేవీ ఎన్ కుమార్ అందరికీ నమస్కారం! సోమవారం అనగా ఈ రోజు ఉదయం 8.00 గంటలకు కేవీబీ పురం మండలంలోని మండల విద్యాశాఖ కార్యాలయం ఆవరణంలో మండల విద్యాశాఖ అధికారులు లక్ష్మీపతి మరియు రవికుమార్ వారి బృందం ఆదర్యంలో జరిగిన మండలంలో పదవతరగతి పరీక్షలో మండల స్థాయిలో అత్యున్నత ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సత్యవేడు శాసన సభ్యులు కోనేటి ఆదిమూలం మరియు జిల్లా విద్యాశాఖాధికారి కేవీ ఎన్ కుమార్ పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో మొదటి , రెండవ మరియు మూడవ స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు శాసన సభ్యులు కోనేటి ఆదిమూలం ఒక్కొరకి 5000 చొప్పున బహుమతులిచ్చి షీల్డ్ మరియు శాలువాతో సత్కరించారు అభినందించారు అలాగే ప్రతి హై స్కూల్లో మొదటి మరియు రెండవ స్థాయిలో ప్రతిభ కనబరిచిన వారికి షీల్డ్ మరియు శాలువాతో సత్కరించి అభినందించారు తదనంతరం విద్యాశాఖ అధికారులతో కలిసి బడి పిలుస్తోంది ప్రచార రథాన్ని జండా ఊపి ప్రారంభించి ర్యాలీగా సాయిబాబా గుడి వరకు వెళ్లి అక్కడ మానవహారం నిర్వహించి బడి పిలుస్తోంది కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. తదనంతరం పేరిందేశం గ్రామంలో మరణించిన టీడీపీ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మాలతి, విద్యాశాఖ అధికారులు, వివిధ పాఠశాలల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు ఎన్డీయే కూటమి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అనారోగ్య బాధితులకు ఆర్థిక భరోసాగా సీఎం సహాయ నిధి:మంత్రి సుభాష్





రామచంద్రపురం,మే,25( శ్రీచక్ర)రామచంద్రపురం నియోజకవర్గంలో వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న 33 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.19.95 లక్షల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్,కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం,ఏ ఎం సి ఛైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ రామచంద్రపురం నియోజకవర్గంలో ఎవరికి ఏ కష్టం వచ్చినా ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు. పేద ప్రజల సంక్షేమం, ముఖ్యంగా ఆరోగ్య పరిరక్షణ విషయంలో ముఖ్యమంత్రి సహాయనిధి కష్టకాలంలో ఆదుకునే ఆపన్నహస్తమని పేర్కొన్నారు.అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ఈ సహాయం గొప్ప భరోసానిచ్చే చర్యగా మంత్రి సుభాష్ అభివర్ణించారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సీఎం సహాయనిధి అందేలా కృషి కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, రామచంద్రపురం రూరల్ మండల టీడీపీ అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనుబాబు, కాజులూరు మండల టిడిపి అధ్యక్షులు చవ్వాకుల నారాయణమూర్తి, గరికపాటి సూర్యనారాయణ, దడాల నాగార్జున, వయిట్ల గజలక్ష్మి, కూటమి పార్టీ నాయకులు, లబ్ధిదారులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఇండస్ట్రియల్ పార్కును ప్రారంభించిన ఎమ్మెల్యే కందుల

మార్కాపురం మే 25 ( శ్రీ చక్ర)మార్కాపురం శాసనసభ్యులు శ్రీ కందుల నారాయణ రెడ్డి మరియు మార్కాపురం జిల్లా కలెక్టర్ శ్రీమతి ఎం విజయ సునీత తర్లుపాడు మండలంలోని మేకల వారి పల్లి టోల్ ప్లాజా వద్ద 15 కోట్ల రూపాయలతో ంఖఎఎఅ ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఓఊఇ ఇండస్ట్రియల్ పార్కును ప్రారంభోత్సవం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎం ఎస్ ఎం ఈ పార్క్ తో ఈ ప్రాంతంలో పారిశ్రామిక అభివృద్ధి మొదలైందని అదే కాకుండా దాదాపు 3 వేల కోట్ల రూపాయలతో రిలయన్స్ బయోగ్యాస్ ప్లాంట్ పనులు కొనకనమిట్ల మండలంలో చురుగ్గా సాగుతున్నాయని త్వరలోనే వేలాది మందికి ప్రత్యక్ష ఉపాధి పరోక్ష ఉపాధి లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల అధికారులు,తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.



## మంత్రి సుభాష్ నికలిసిన బార్ అసోసియేషన్ సభ్యులు



రామచంద్రపురం, మే 25( శ్రీచక్ర) రామచంద్రపురం లో అదనపు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు మంజూరైన విషయంపై కోర్టు ఏర్పాటుకు భవనం ఏర్పాటు విషయమై రామచంద్రాపురం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కోటిపల్లి లోవరాజు ఆధ్వర్యంలో పలువురు న్యాయవాదులు రాష్ట్ర కార్మిక ఫ్యాక్టరీలు బాయిలర్స్ మరియు ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్ శాఖ మంత్రివర్యులు వాసంశెట్టి సుభాష్ ను సోమవారం సాయంత్రం టిడిపి కార్యాలయంలో కలిశారు. ప్రెసిడెంట్ కోటిపల్లి లోవరాజు మాట్లాడుతూ కోర్టుల ప్రాంగణంలో ఉన్న పాత మండల రెవెన్యూ కార్యాలయాన్ని అదనపు సీనియర్ సివిల్ జడ్జ్ కోర్ట్ ఏర్పాటుకు అనుమతిని మంజూరు చేయించాలని కోరారు.కక్షిదారుల సౌకర్యార్థం కోర్టు ఏర్పాటుకు సహకరించాలని పలువురు సీనియర్ న్యాయవాదులు కోరారు.దీనితో మంత్రి సుభాష్ మాట్లాడుతూ తప్పకుండా కోర్టు ఏర్పాటుకు పాత మండల రెవెన్యూ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడానికి చర్యలు చేపడతానని న్యాయవాదులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వాసంశెట్టి సత్యం ఫౌండేషన్ ఛైర్మన్ వాసంశెట్టి సత్యం, జనసేన పార్టీ ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్, ఏఎంసీ మాజీ ఛైర్మన్ టిడిపి సీనియర్ నాయకులు గరికపాటి సూర్యనారాయణ మూర్తి,మార్కెట్ కమిటీ ఛైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, సీనియర్ న్యాయవాదులు పద్మనాభ రాజు, కముజు సూర్యనారాయణ, చిప్పాడ గోవిందాచార్యులు, వెలగల నరేందర్ రెడ్డి, బి.తారకేశ్వరరావు, ఆనాల గంగాభవాని ,పిల్లా పృథ్వి, శెట్టి వవిత, శాఖ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు

## అధునాతన సాంకేతిక కోర్సులతో ఉజ్వల భవిష్యత్తు. జిల్లా కలెక్టర్ విజయ సునీత



మార్కాపురం మే 25 ( శ్రీ చక్ర)మార్కాపురం మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు అధునాతన సాంకేతిక కోర్సులను నేర్చుకోవాలని తద్వారా మంచి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీత అన్నారు. స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో నూతన టెక్నాలజీ పై విద్యార్థులకు శిక్షణ ఇచ్చేందుకు ఇన్ఫోసిస్ స్ప్రింగ్ బోర్డ్ బస్సులో శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం స్థానిక కలెక్టరేట్లో ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా బస్సులోనే శిక్షణ అందించేందుకు ప్రత్యేక కార్యక్రమం ప్రవేశపెట్టిందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం నేటి నుంచి ఈ నెల 30వ తేదీ వరకు జరుగుతుందన్నారు. ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, రోబోటిక్స్, మైక్రో కంట్రోలర్స్, సెన్సార్స్, 3ట ప్రింటింగ్ వంటి వాటిపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. 7 వ తరగతి నుంచి బీటెక్ విద్యార్థుల వరకు ఈ కోర్సులను నేర్చుకోవచ్చన్నారు. 26న కిట్స్ ఇంజనీరింగ్ కాలేజ్, 27న ఎర్రగొండపాలెం లో, 29న గిద్దలూరులో, 30 వ తేదిన కనిగిరిలో మొత్తం 500 మందికి శిక్షణ ఇవ్వనున్నట్ల పేర్కొన్నారు. విద్యార్థులు ఈ ఆకాశాన్ని సద్వినియోగం చేసుకొని భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈవో ఎస్. సుబ్బారావు, జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి కంచిబాబు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ పార్టీ అభివృద్ధికి తోడ్పడండి. షేక్ మహబూబ్ వలి

మార్కాపురం మే 25 ( శ్రీ చక్ర)మార్కాపురం.కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లి పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలీ నూతనంగా పార్టీ లో.చేరిన.వారిని.కోరారు..సోమవారం న పట్టణంలోని తన కార్యాలయం నందు పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు..పార్టీ లో చేరిన షేక్ మొహమ్మద్ అనీస్,దూదేకుల జాకీర్ భాష,బేతం లక్ష్మయ్య, సయ్యద్ మౌలాలిల.కు.డాక్టర్.షేక్.మహబూబ్ వలి శుభాకాంక్షలు తెలిపారు..ఈ నేపథ్యంలో డాక్టర్ షేక్ మహబూబ్ వలి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రానున్న రోజుల్లో ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా సారద్యం లో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నారని తెలిపారు..కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే దేశాభివృద్ధి మరియు సోదర భావం పెంపొందుతుందని వెల్లడించారు..2014 కు ముందు కాంగ్రెస్ పార్టీ హయాంలో నిత్యవసర ధరలు సామాన్యులకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు..తద్వారా ప్రతి కుటుంబం కూడా సుఖ సంతోషాలతో ఉన్నారని తెలిపారు..నేటి బిజెపి ప్రభుత్వ పాలన లో పేదవాడు జీవనం గడపాలంటే చాలా దుర్భరంగా మారిందని.పేర్కొన్నారు..నిత్యవసర వస్తువులు గ్యాస్,డీజిల్ పెట్రోల్ వంటి ధరలు విపరీతంగా పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు..నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించి సామాన్యులపై భారం లేకుండా చూడాలని ప్రభుత్వాన్ని డాక్టర్ షేక్ మహబూబ్ వలీ కోరారు.



# జూన్ నుంచి అందుబాటులోకి భోగాపురం ఎయిర్ పోర్టు

శ్రీకాకుళం, మే 25, ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల కల అయిన భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం త్వరలోనే అందుబాటులోకి రానుంది. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు సంబంధించిన పనులను అత్యంత వేగంగా పూర్తి చేసి, జూన్ నెలాఖరు నాటికి విమానాశ్రయాన్ని సిద్ధం చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. జూన్‌లో ఎయిర్‌పోర్టు పనులు ముగియనుండటంతో, జులై నుంచి ఇక్కడి నుంచి అధికారికంగా విమాన సర్వీసులు ప్రారంభం కానున్నాయిఎయిర్‌పోర్టు ప్రారంభానికి ముందే అంతర్జాతీయ విమానయాన సంస్థలు భోగాపురం నుంచి సర్వీసులు నడిపేందుకు ఆసక్తి చూపిస్తున్నాయి. ఇందులో భాగంగా సింగపూర్ ఎయిర్‌లైన్స్ అనుబంధ చౌక ధరల విమానయాన సంస్థ కీలక ప్రకటన చేసింది. ఈ ఏడాది జులై 8వ తేదీ నుంచే భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి తమ విమాన సర్వీసులను నడుపుతామని సదరు సంస్థ అధికారికంగా వెల్లడించింది. దీనితో ఎయిర్‌పోర్టు ప్రారంభమైన తొలి రోజుల్లోనే ఉత్తరాంధ్రకు సింగపూర్‌తో అంతర్జాతీయ కనెక్టివిటీ లభించనుంది.భోగాపురం విమానాశ్రయం అందుబాటులోకి రావడం వల్ల విజయనగరం, విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాల ప్రజలకు అంతర్జాతీయ ప్రయాణాలు మరింత సులభతరం కానున్నాయి. విశాఖపట్నం ఐటీ, ఫార్మా రంగాలు మరింత వృద్ధి చెందడానికి, పర్యాటక రంగం విస్తరించడానికి ఈ ఎయిర్‌పోర్టు కీలక మైలురాయిగా మారనుంది. గడువులోగా పనులన్నీ పూర్తి చేసి జులైలో విమానాలను పరుగులు పెట్టించడానికి కూటమి ప్రభుత్వం అన్ని రకాల చర్యలను ముమ్మరం చేసింది. ఉత్తరాంధ్రలోని ఫార్మా, ఆక్వా, ఐటీ ఉత్పత్తులను విదేశాలకు ఎగుమతి చేయడానికి వీలుగా ఇక్కడ ఒక భారీ అంతర్జాతీయ కార్గో టెర్మినల్ ను కూడా ఏర్పాటు చేస్తున్నారు.కాగా ఈ విమానాశ్రయాన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో జీఎంఆర్ విశాఖపట్నం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్ సంస్థ నిర్మిస్తోంది. ఎయిర్‌పోర్ట్ మొదటి దశ పూర్తి కాగానే, ఇక్కడి నుంచి ఏడాదికి సుమారు 60 లక్షల మంది ప్రయాణికులు ప్రయాణించేలా వసతులు కల్పిస్తున్నారు. ఇక్కడ నిర్మిస్తున్న రన్‌వే పొడవు సుమారు 3.8 కిలోమీటర్లు. దీనివల్ల ప్రపంచంలోనే అతి పెద్ద ప్రయాణీకుల విమానమైన ఎయిర్‌బస్ ఏ380 లాంటి జంబో జెట్ విమానాలు కూడా ఇక్కడ సులభంగా ల్యాండ్ అవ్వగలవు.జూలై నుంచి సింగపూర్ కుఉత్తరాంధ్ర ప్రజలు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభానికి వేగంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇప్పటికే నిర్మాణ పనులు చివరి దశకు చేరుకోగా, మరికొన్ని వారాల్లోనే ఈ ఎయిర్‌పోర్ట్ ప్రజలకు అందుబాటులోకి రానుందనే వార్త ప్రాంత ప్రజల్లో ఉత్సాహాన్ని పెంచుతోంది. జూలై తొలి వారంలోనే విమానాశ్రయాన్ని అధికారికంగా ప్రారంభించే అవకాశాలు ఉన్నాయని సమాచారం.ఈ ప్రాజెక్ట్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా జూలై 5న ప్రారంభించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఆ తర్వాత జూలై 8 నుంచి పూర్తి స్థాయిలో విమాన సర్వీసులు ప్రారంభమవుతాయని అధికారులు భావిస్తున్నారు. ఇప్పటికే పలు విమానయాన సంస్థలు తమ కార్యకలాపాలను భోగాపురం నుంచి ప్రారంభించేందుకు అంతర్గతంగా ఏర్పాట్లు చేసుకుంటున్నాయని చెబుతున్నారు. ఈ విమానాశ్రయానికి స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు పేరు పెట్టడం ప్రత్యేకతగా మారింది. జూలై 4న అల్లూరి జయంతి ఉండటంతో, మరుసటి రోజే విమానాశ్రయం ప్రారంభం జరగడం ఉత్తరాంధ్ర ప్రజలకు భావోద్వేగపూరితమైన అంశంగా మారుతోంది.

ఒకవైపు అల్లూరికి ఘన నివాళి, మరోవైపు ప్రాంత అభివృద్ధికి భారీ అడుగు అనే భావన ప్రజల్లో కనిపిస్తోంది. భోగాపురం ఎయిర్‌పోర్ట్ ప్రారంభం తర్వాత విశాఖపట్నం విమానాశ్రయం భవిష్యత్తుపై కూడా చర్చ సాగుతోంది. ప్రస్తుతం ఉన్న విశాఖ ఎయిర్‌పోర్ట్ నేవీ ఆధీనంలోని ప్రాంతంలో ఉండటంతో విస్తరణకు పరిమితులు ఉన్నాయి. ఈ కారణంగానే కొత్త అంతర్జాతీయ స్థాయి విమానాశ్రయం అవసరం చాలా కాలంగా ఉందని అధికారులు చెబుతున్నారు. భోగాపురం ప్రారంభమైతే ప్రధానంగా అంతర్జాతీయ, దేశీయ విమానాల రాకపోకలు అక్కడికే మారే అవకాశం ఉందని భావిస్తున్నారు.ఇప్పటికే కొన్ని ఎయిర్‌లైన్స్ తమ ప్రయాణికులకు కొత్త విమానాశ్రయానికి సంబంధించిన సమాచారం అందిస్తున్నట్లు తెలుస్తోంది. సింగపూర్ ఎయిర్‌లైన్స్ సహా మరికొన్ని సంస్థలు జూలై నుంచి భోగాపురం నుంచే సేవలు అందించేందుకు సన్నాహాలు చేస్తున్నాయని సమాచారం. దీంతో ప్రయాణికులు కూడా కొత్త ఎయిర్‌పోర్ట్‌కు అలవాటు పడే పరిస్థితి ఏర్పడుతోంది. ఇక ఈ ప్రాజెక్ట్ చుట్టూ మరో రాజకీయ చర్చ కూడా మొదలైంది. ప్రస్తుతం కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఈ ఎయిర్‌పోర్ట్ పనులపై ప్రత్యేక దృష్టి పెట్టారని చెబుతున్నారు. గత రెండేళ్లుగా ఆయన ఈ ప్రాజెక్ట్ పురోగతిని దగ్గరుండి పర్యవేక్షించారని రాజకీయ వర్గాలు అంటున్నాయి. అయితే త్వరలో కేంద్ర కేబినెట్ విస్తరణ జరిగే అవకాశం ఉందన్న వార్తలతో అప్పటికీ ఆయన అదే శాఖలో కొనసాగుతారా లేదా అనే చర్చ మొదలైంది. భోగాపురం విమానాశ్రయం ప్రారంభం ఉత్తరాంధ్ర అభివృద్ధికి కీలక మలుపుగా మారుతుందని స్థానిక ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. పరిశ్రమలు, పర్యాటకం, ఉద్యోగ అవకాశాలు పెరగడంతో పాటు ప్రాంతానికి అంతర్జాతీయ గుర్తింపు కూడా వస్తుందని భావిస్తున్నారు.

## కేసును విచారించకుండా.,. జగన్ పై విమర్శలా .కూటమి నేతల గొడ్డలి వేటు , వైసీపీ నేత సయ్యద్ గౌస్ మోహిద్దీన్ కౌంటర్



మార్కాపురం మే 25 ( శ్రీ చక్ర)మార్కాపురం వైయస్ వివేకానంద రెడ్డి హత్య కేసు విచారించే అధికారం కూటమి సర్కార్కు ఉన్న ఆ పని చేయకుండా కేవలం జగన్ పై గోడ్డలివేటు అన్న విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉందని వైసీపీ మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ విమర్శించారు. ఆ కేసును విచారించే అధికారం కూటమి సర్కార్కు ఉన్న కేవలం జగన్ను విమర్శించి ఇరకాటంలో నెట్టాలన్న ఉద్దేశంతోనే కేసు ముందుకు సాగకుండా అడ్డుకుంటున్నారని విమర్శించారు. కేసు విచారణ పూర్తయితే జగన్ పై వస్తున్న ఆరోపణలు నిజం లేదని తేలిపోతుందని అందుకే కూటమి సర్కా ఈ తరహా ధోరణిని అవలంబిస్తోందని ఆయన విమర్శించారు. గొడ్డలి వేటు అన్న విమర్శలు మాని కూటమి సర్కార్కు దమ్ముంటే కేసును పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ప్రజలు ఎంతో విజ్ఞులని ఈ విమర్శలు పట్టించుకోరని కూటమినేతలకు సూచించారు. ప్రజలకు కావాల్సిన సంక్షేమ పథకాలు అందించకుండా వాటి నుంచి తప్పించుకునేందుకు జగన్ పై విమర్శలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. ఈ తరహా విమర్శలను వైసిపి నేతలంతా ఐక్యంగా అడ్డుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. పార్టీ కోసం జగన్ కోసం కష్టపడి పనిచేస్తున్న నేతల పత్రికా ప్రకటనలను కూడా పార్టీలోనే కొందరు మహానుభావులు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వారు కూడా ఈ రకమైన ధోరణి మార్చుకొని పార్టీ కోసం అందర్నీ ఐక్యంగా ముందుకు తీసుకెళ్లాలని కోరారు.

## వక్కలగడ్డ కు టిడిపి సముచిత స్థానం.వినుకొండ నియోజక వర్గ టిడిపి పరిశీలకునిగా నియామకం.

మార్కాపురం మే 25( శ్రీ చక్ర)మార్కాపురం.ఇటీవల తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గా నియమితులైన వక్కలగడ్డ మల్లికార్జునరావు కు ఆ పార్టీ రాష్ట్ర అధిష్టానం మరో కీలక మైన బాధ్యతను అప్పజెప్పింది.ఈయనను పల్నాడు జిల్లా వినుకొండ నియోజక వర్గానికి పార్టీ పరిశీలకునిగా నియమిస్తూ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు నుండి సోమవారం అధికారికంగా ఉత్తర్వులు వెలువడ్డాయి.అలాగే ఈయన 2024 అసెంబ్లీ ఎన్నికల ముందు నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజక వర్గానికి పార్టీ పరిశీలకునిగా, పార్టీ వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి గా కూడా పనిచేశారు. ఈయన సతీమణి వక్కలగడ్డ రాధిక గతంలో మార్కాపురం మున్సిపల్ చైర్మన్ గా బాధ్యతలను నిర్వర్తించారు.టిడిపి పార్టీతో రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన వక్కలగడ్డ అనేక ఆటుపోట్లను తట్టుకుంటూ అదే పార్టీలో సుదీర్ఘ కాలం నుండి కొనసాగుతుండడం విశేషం.ఈయన ఇప్పటివరకు పార్టీ అప్పజెప్పిన భాధ్యతలను సమర్ధవంతంగా నిర్వర్తిస్తూ వచ్చారు.ఈయన పార్టీకి చేసిన సేవలను గుర్తించి, పరిగణలోకి తీసుకున్న పార్టీ జాతీయ అధ్యక్షులు,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పార్టీ రాష్ట్ర కమిటీలో ఇటీవల సెక్రెటరీ గా అవకాశం ఇవ్వడం ఆనందంగా ఉందని వక్కలగడ్డ అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వినుకొండ నియోజక వర్గానికి పరిశీలకునిగా నియమితులైన సందర్భంగా వక్కలగడ్డ మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో పార్టీ రాష్ట్ర సెక్రెటరీ గా, వినుకొండ నియోజక వర్గానికి పరిశీలకునిగా నియమించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్, రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు.కేంద్రంలో, రాష్ట్రంలో ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వాలు అమలు పరుస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి, మరోవైపు పార్టీ బలోపేతం కొరకు శాయశక్తుల కృషి చేస్తానని టిడిపి రాష్ట్ర సెక్రెటరీ, వినుకొండ నియోజక వర్గ పార్టీ పరిశీలకులు వక్కలగడ్డ మల్లికార్జునరావు తెలిపారు.



## అడ్మినిస్ట్రేషన్ లో లోకేష్ మార్క్

గుంటూరు, మే 25,ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మంత్రి నారా లోకేశ్ తీసుకుంటున్న నిర్ణయాలు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారుతున్నాయి. ముఖ్యంగా ప్రతిపక్ష నేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కి రాజకీయంగా ఎలాంటి అవకాశం ఇవ్వకుండా ముందుగానే జాగ్రత్త పడుతున్నారనే చర్చ రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది. ప్రభుత్వంపై విమర్శలు వచ్చే అంశాల్లో కేవలం రాజకీయ సమాధానాలకే పరిమితం కాకుండా, అసలు సమస్య ఎక్కడ ఉందో గుర్తించి వెంటనే పరిష్కారం చూపించే విధానాన్ని లోకేశ్ అనుసరిస్తున్నారని అధికారులు, విశ్లేషకులు



చెబుతున్నారు.ఇటీవల రాష్ట్ర స్థాయి దివ్యాంగుల సంఘం ప్రతినిధులు మాజీ సీఎం జగన్‌ను కలిసి యూనివర్సిటీ ఉద్యోగాల భర్తీ నోటిఫికేషన్‌లో తమకు రావాల్సిన రిజర్వేషన్లు ఇవ్వలేదని ఫిర్యాదు చేశారు. దీనిపై జగన్ ప్రభుత్వాన్ని విమర్శిస్తూ దివ్యాంగులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ ఘటన రాజకీయంగా చర్చకు దారి తీసింది. అయితే సాధారణంగా ఇలాంటి సందర్భాల్లో అధికార పార్టీ ప్రతిపక్షంపై విమర్శలు చేయడం లేదా రాజకీయంగా ఎదురుదాడి చేయడం సహజం. కానీ ఈ అంశంలో లోకేశ్ వ్యవహరించిన తీరు భిన్నంగా ఉందని చెబుతున్నారు.విద్యాశాఖ అధికారులతో అత్యవసర సమీక్ష నిర్వహించిన లోకేశ్, సమస్య ఎందుకు వచ్చింది? ఎక్కడ లోపం జరిగింది? దానికి బాధ్యులు ఎవరు? అనే అంశాలపై ఆరా తీశారని సమాచారం. ప్రభుత్వం పారదర్శకంగా పనిచేస్తున్న సమయంలో దివ్యాంగులు ప్రతిపక్ష నేతను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందని అధికారులను ప్రశ్నించారనే చర్చ సాగుతోంది. కేవలం రాజకీయ పరమైన నష్టం కాకుండా, ప్రజలకు న్యాయం ఆలస్యం కావడంపైనా ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారని అంటున్నారు.దివ్యాంగులకు ఎలాంటి అన్యాయం జరగకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని, పూర్తి నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించినట్టు సమాచారం. సమస్యను రాజకీయంగా పెద్దది కాకముందే పరిష్కరించాలనే దిశగా లోకేశ్ వేగంగా స్పందించారని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. దీనిని కొత్త తరహా పాలనా శైలిగా కూడా కొందరు అభివర్ణిస్తున్నారు.ఇప్పటికే విద్యా రంగంలో పలు మార్పులు తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్న లోకేశ్, చిన్న చిన్న అంశాలపైనా ప్రత్యేక దృష్టి పెడుతున్నారని చెబుతున్నారు. గతంలో పాఠ్యపుస్తకాలలో లింగ సమానత్వానికి విరుద్ధంగా ఉన్న కొన్ని చిత్రాలను గుర్తించి వెంటనే మార్పులు చేయించిన ఘటనను కూడా ఇప్పుడు గుర్తు చేస్తున్నారు. అదే విధంగా దివ్యాంగుల సమస్య విషయంలో కూడా ఆలస్యం చేయకుండా స్పందించడం ద్వారా ప్రభుత్వంపై విమర్శలకు అవకాశం ఇవ్వకూడదనే వ్యూహంతో ముందుకెళ్తున్నారని అంటున్నారు.ప్రస్తుతం కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలపై ప్రతిపక్షం విమర్శలు చేస్తూనే ఉంది. అలాంటి పరిస్థితుల్లో ప్రతి అంశాన్ని రాజకీయ కోణంలో కాకుండా పరిపాలనా కోణంలో చూసి పరిష్కారం చూపడం ద్వారా ప్రజల్లో విశ్వాసం పెంచాలనే ప్రయత్నం లోకేశ్ చేస్తున్నారని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.


## డివిజన్లు పెరిగిన తర్వాతే జీవీఎంసీ ఎన్నికలు

విశాఖపట్టణం, మే 25, మహా విశాఖ నగర పాలక సంస్థ జీవీఎంసీ పాలక వర్గం మార్చి 17తో పదవీ విరమణ చేసింది. దాంతో అంతా మాజీలు అయ్యారు. కొత్తగా ఎన్నికలు నిర్వహిసే మరోసారి కార్పొరేటర్ అనిపించుకోవాలని అంతా ఆశగా ఎదురుచూస్తున్నారు. పదవి పోయి అపుడే రెండు నెలలు పై దాటింది. ఇలా మాజీ కార్పొరేటర్లు ఉంటే ఆశావహులు కూడా అనేక మంది రేసులోకి వస్తున్నారు. అందరి ఆలోచనలు ఎన్నికల మీదనే ఉన్నాయి. కూటమి ప్రభుత్వం సెప్టెంబర్ లో ఎన్నికలు నిర్వహిస్తుంది అన్న వార్తలతో అంతా వేచి చూస్తున్న నేపథ్యం ఉంది. అయితే జీవీఎంసీ ఎన్నికలు వాయిదా పడతాయని తాజాగా వస్తున్న వార్తలు అయితే ఆశావహులలో ఆందోళన కలిగిస్తున్నాయి.ఎందుకు జీవీఎంసీ ఎన్నికలు వాయిదా పడతాయి అంటే వార్డుల సంఖ్యను పెంచాలన్న డిమాండ్ వల్లనే అని అంటున్నారు. జీవీఎంసీకి 98 వార్డులు ప్రస్తుతం ఉన్నాయి. అయితే ప్రతీ పదిహేను వేల మందికి ఒక డివిజన్ అన్న విధానం మేరకు కార్పోరేషన్ వర్డులు విభజించాలని ప్రభుత్వం సూచించిన నేపధ్యంలో జీవీఎంసీ అధికారులు కసరత్తు చేసి 120 దాకా వార్డులను పెంచారు. ఆ ముసాయిదాను ప్రభుత్వానికి పంపించారు కూడా. అయితే అలా కాదు వార్డులను ఏకంగా 150 దాకా పెంచాలని స్థానిక ప్రజా ప్రతినిధుల నుంచి ఒత్తిడి వస్తోంది అని తెలుస్తోంది.అయితే మరో ముప్పై వార్డులు పెంచాలీ అంటే జీవీఎంసీకి పక్కన ఉన్న అరవై దాకా ఉన్న పంచాయతీలను జీవీఎంసీలో విలీనం చేసుకోవాల్సి ఉంటుంది. అలా చేయడం వల్ల వార్డుల సంఖ్య బాగా పెరుగుతుంది. పెందుర్తి, ఆనందపురం, భీమునిపట్నం, పద్మనాభం మండలాలను జీవీఎంసీలో విలీనం చేయాలని డిమాండ్ అయితే ఉంది. వాటికి ఆయన పంచాయతీలలో కూడా సుముఖత ఉంది అని అంటున్నారు. పెద్ద కసరత్తు గానే : అయితే జీవీఎంసీలో ఈ వార్డుల విభజన అన్నది పెద్ద కసరత్తు గానే చూస్తున్నారు. ఇదంతా అయ్యేసరికి కనీసంగా ఆరు నుంచి ఎనిమిది నెలల సమయం పడుతుందని అంటున్నారు. దాంతో సెప్టెంబర్ నెలలో ఎన్నికలు జీవీఎంసీకి ఉండే చాన్స్ లేదని అంటున్నారు. ఇక వార్డుల సంఖ్య పెరిగితే కూటమిలోని మూడు పార్టీల ఆశావహులకు పోటీ చేసేందుకు వీలు కలుగుతుంది. అదే సమయంలో పరిశ్రమలు అభివృద్ధి అంతా రూరల్ సెక్టార్ వైపుగానే ఉంది. అందువల్ల అక్కడ పంచాయతీలను జీవీఎంసీలో చేర్చితే అర్బన్ లుక్ వస్తుందని అభివృద్ధి కూడా వేగవంతం అవుతుందని, అనుమతులకు కూడా సులువుగా ఉంటుందని భావిస్తున్నారు.

ఇదిలా ఉంటే విశాఖ ఉత్తర నియోజకవర్గానికి చెందిన బీజేపీ ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు కూడా జీవీఎంసీ వార్డులను 150 దాకా పెంచాలని కోరుతున్నారు. ఈ మేరకు ఆయన మున్సిపల్ మంత్రి నారాయణను కలిసి వినతి చేశారు. కూటమి ప్రభుత్వానికి ఇప్పటికే ఎమ్మెల్యేలు కూడా దీని మీద కోరారని అంటున్నారు. ప్రభుత్వ పెద్దలు కూడా జీవీఎంసీ విస్తరణకు అంగీకరించారని చెబుతున్నారు. దాంతో జీవీఎంసీ వార్డులు బాగా పెరుగుతాయని చెబుతున్నారు. అదే కనుక జరిగితే మాత్రం ఎన్నికలు వాయిదా పడడం ఖాయంగా కనిపిస్తోంది. దాంతో రాష్ట్రంలో మిగిలిన కార్పోరేషన్లు మున్సిపాలిటీలతో పాటుగా జీవీఎంసీ ఎన్నికలు ఉండవన్న చర్చ సాగుతోంది. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

## ఎన్ఆర్ ఐ తమ్ముళ్ల మధ్య విబేధాలు

నెల్లూరు, మే 25, తెలుగుదేశం ఎన్ఆర్ఐ విభాగంలో వర్గ విభేదాలు తీవ్ర చర్చనీయాంశంగా మారుతున్నాయని అంటున్నారు. గల్ఫ్ దేశాల్లో టీడీపీ నేతలు రెండు వర్గాలుగా విడిపోయి పోటాపోటీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని చెబుతున్నారు. విదేశాల్లోనూ ఈ తరహా రాజకీయంతో పార్టీకి తలనొప్పిగా మారుతున్నారని పలువురు ఎన్ఆర్ఐ టీడీపీ నేతలపై కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొంతకాలంగా గల్ఫ్ టీడీపీ విభాగంలో కొనసాగుతున్న ఆధిపత్య పోరుతో పార్టీ నేతలు పరస్పరం ముఖాలు కూడా చూసుకోని బద్ధ విరోధుల్లా వ్యవహరిస్తున్నారని అంటున్నారు. ఈ పరిస్థితులతో గల్ఫ్ టీడీపీలో గందరగోళం చోటుచేసుకుందని చెబుతున్నారు.ఇక ఎన్ఆర్ఐ నేతల వ్యవహారశైలితో గల్ఫ్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో పాల్గొనేందుకు వెళుతున్న రాష్ట్ర నేతలు కూడా ఇబ్బంది పడుతున్నట్లు చెబుతున్నారు. అయితే ఒక నేత మాత్రం వర్గాలను పెంచేలా వ్యవహరిస్తున్నారని జరుగుతున్న ప్రచారం మరింత హీట్ పుట్టిస్తోందని అంటున్నారు. తరచూ గల్ఫ్ కు వస్తున్న ఆ నేత అగ్నికి ఆజ్యం పోసేలా ప్రవర్తిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇక గల్ఫ్ టీడీపీలో విభేదాలు ఉన్నట్లు జరుగుతున్న ప్రచారం ఎన్ఆర్ఐ టీడీపీలో కలవరం పుట్టిస్తోందని అంటున్నారు. ఎన్ఆర్ఐ నేతలుగా చెప్పుకునే వారు కూడా పార్టీ కార్యక్రమాలకు అంటీముట్టనట్లు వ్యవహరిస్తున్నారని, స్థానికంగా ఉన్న కార్యకర్తలను కూడా కలవడం లేదని అంటున్నారు. విదేశాల నుంచి వచ్చే పార్టీ నేతలను కలిసేందుకు కూడా గల్ఫ్ లో ఉన్న ఒక పెద్ద ఇష్టపడటం లేదని అంటున్నారు. ఆయన అలా ఎందుకు ప్రవర్తిస్తున్నారనేది ఎవరికీ అంతుచిక్కడం లేదన్న చర్చ ఆసక్తి రేపుతోంది. రాజకీయంగా కీలకమైన గల్ఫ్ ప్రాంతాన్ని పార్టీ నాయకత్వం నిర్లక్ష్యం చేయడంపై కార్యకర్తలు ఆందోళన చెందుతున్నారని అంటున్నారు. మరోవైపు పార్టీ హైకమాండ్ గల్ఫ్ టీడీపీని పట్టించుకోవడం లేదని, ఎక్కువగా అమెరికా, బ్రిటన్ లో ఉండే పార్టీ నేతలకే అవకాశాలు ఇస్తున్నారని, ఆయా శాఖలకే ప్రాధాన్యం ఇస్తున్నారని పశ్చిమాసియాలో ఉన్న కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా, గల్ఫ్ టీడీపీ విభేదాలు ఉన్నాయనే విషయం తాజాగా మరోమారు బయటపడింది. పార్టీ మహానాడుకు ముందు జిల్లాల్లో మినీ మహానాడు నిర్వహించినట్లే, విదేశాల్లో సమావేశాలు జరుగుతున్నాయి. ఇక శుక్రవారం ఖతార్ లో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి కొలుసు పార్థసారథి హాజరయ్యారు. అయితే మరోవర్గం కూడా ఖతార్ లో సమావేశం ఏర్పాటు చేసి దీనికి పెనమలూరు ఎమ్మెల్యే బొడే ప్రసాద్ ను ముఖ్య అతిథిగా తీసుకువచ్చింది. దీంతో ఒకే రోజు, ఒకే దేశంలో రెండు వేర్వేరు సమావేశాలు జరగడం కార్యకర్తల్లో గందరగోళానికి దారితీసిందని అంటున్నారు. ఈ పోటాపోటీ కార్యక్రమాలను అడ్డుకునేందుకు రెండు పక్షాలు చివరి వరకు ప్రయత్నించాయని కూడా చెబుతున్నారు. ఈ పరిణామాలు గల్ఫ్ లో ఉంటున్న టీడీపీ కార్యకర్తలను ఆవేదనకు గురిచేస్తున్నాయి. పశ్చిమాసియాలో సుమారు 5 లక్షల మంది తెలుగువారు పనిచేస్తున్నారని చెబుతున్నారు. ఇందులో గోదావరి జిల్లాల వాసులతోపాటు రాయలసీమ ప్రాంతానికి చెందిన వారు ఎక్కువగా ఉన్నారని అంటున్నారు. పార్టీలో పరిణామాలను ప్రత్యర్థులు అనుకూలంగా మలచుకునే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. గల్ఫ్ లోనే ఉంటున్న మలయాళీలు పార్టీలను బలోపేతం చేసుకుంటుంటే, టీడీపీ లో మాత్రం భిన్నమైన పరిస్థితులు ఉన్నాయని కార్యకర్తలు వాపోతున్నారు. ప్రధానంగా గ్రూపు రాజకీయాలు, కులాల ఆధిపత్యం వల్ల పార్టీకి నష్టం చేస్తోందన్న వాదన వినిపిస్తోంది. ఈ పరిస్థితిని సరిదిద్దేందుకు హైకమాండ్ తక్షణమే దిద్దుబాటు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.




# ఉక్కులాంటి బలం.. రాయలసీమ 'రాగిసంగటి'.. ఇలా చేస్తే కమ్మగా ఉంటుంది!



రాగి సంగటి.. నాటుకోడి పులుసు సూపర్ కాంబినేషన్ అని చెబుతారు. తాత ముత్తాతల కాలం నుంచి ఇప్పటి జనరేషన్ వరకూ రాగిసంగటిని తినడానికి ఇష్టపడుతుంటారు. రాగిసంగటిని ఇంట్లోనే తయారు చేసుకునేందుకు ఆసక్తిని చూపిస్తుంటారు. అయితే ఈ రాగిసంగటిని ఎలా తయారు చేసుకోవాలి..? కావాల్సిన పదార్థాలు ఏంటి..? ఈ రాగిసంగటి తయారు చేసుకోవడానికి కావాల్సిన పదార్థాలు చూస్తే.. బియ్యం 1 గ్లాస్,?రాగి పిండి 2 గ్లాసులు, నీళ్లు?8 గ్లాసులు, తగినంత నెయ్యి.. రాగిసంగటి తయారీకి తక్కువ పదార్థాలే సరిపోతాయి. ఇక రాగిసంగటి ఎలా తయారు చేసుకోవాలంటే.. ముందుగా?కుక్కర్ లో బియ్యాన్ని శుభ్రంగా కడిగి 8 గ్లాసుల నీళ్లు పోసి మూత పెట్టుకుని 15 నిమిషాలు నానబెట్టుకోవాలి. బియ్యం నానిన తర్వాత ఆ కుక్కర్ ను స్టవ్ మీద పెట్టి 4 విజిల్స్ వచ్చేంత వరకూ కుకింగ్ చేసుకుని స్టవ్ ఆఫ్ చేసుకోవాలి. ఆ తర్వాత కుక్కర్?ఆవిరి పోయాక మూత తీసి అందులో రుచికి సరిపడా ఉప్పు వేసి అన్నాన్ని కొంచెం మెత్తగా నలుపుకోవాలి. అలా అన్నాన్ని నలుపుకున్నాక స్టవ్?ఆన్?చేసి ఈ మిశ్రమంలో రాగి పిండి వేసుకోవాలి. రాగి పిండిని ఒకే దగ్గర కాకుండా అన్నం మీద సమానంగా స్ప్రెడ్??చేసుకుని మూత పెట్టి 5 నిమిషాలపాటు ఉడికించుకోవాలి. రాగి పిండి మగ్గిన తర్వాత గరిటెతో ఉండలు లేకుండా బాగా కలుపుకోవాలి. అందులో తగినంత నెయ్యి వేసి కొద్దిసేపు ఉడికించాలి. చివరిగా సంగటిపై నీళ్లు చల్లి మరో 3 నిమిషాలు పాటు ఉడికించుకోవాలి. ఆ తర్వాత స్టవ్ ఆఫ్ చేసి మరో గిన్నె తీసుకోవాలి. గిన్నె లోపలి భాగంలో నెయ్యి అప్లై చేసుకోవాలి. ఆ గిన్నెలోకి రాగి మిశ్రమాన్ని కొంచెం కొంచెం వేసుకుని రౌండ్ గా తిప్పాలి. అప్పుడు సంగటి ముద్దలా వస్తుంది. దాన్ని మరో ప్లేట్ లోకి తీసుకుని ఇష్టమైన కర్రీతో తినడమే.

# రోజూ ఒక టీ స్పూన్ పొడి చాలు..షుగర్, గుండె, కొలెస్ట్రాల్ సమస్యలు దూరం..!!

మునగాకులో అనేక రకాల పోషకాలు ఉన్నాయి. మునగాకు పొడి అనేది ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే ప్రకృతిసిద్ధమైన ఔషధం. మునగాకులో అనేక రకాల పోషకాలు ఉన్నాయి. మునగాకును ఎండబెట్టి పొడి చేసి కూడా తినవచ్చు. మునగాకు పొడిని రోజూ ఒక టీస్పూన్ మోతాదులో తినడం వల్ల ఎన్నో అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని వైద్యులు చెబుతున్నారు. దీర్ఘ కాలిక సమస్యల నియంత్రణలో ఈ పొడి ఎంతో మేలు చేస్తుంది. గుండె సంబంధిత సమస్యలతో పాటుగా షుగరు.. కొలెస్ట్రాల్ తో బాధపడుతున్న వారికి ఉపశమనం ఇస్తుంది. మునగ ఆకు పొడిని వాడడం వల్ల చర్మంపై ముడతలు తగ్గిపోతాయి. దీంతో యవ్వనంగా కనిపి స్తారు. మునగాకుల పొడిలో కాస్త రోజ్ వాటర్ కలిపి నల్లని మచ్చలు, మొటిమలు ఉన్న చోట రాసి ఆ తరువాత తరువాత కడిగేయాలి. ఇలా చేస్తుంటే ఆయా సమస్యలు తగ్గుతాయి. మునగాకుల్లో పోషకాలు మెండుగా ఉంటాయి. అందువల్ల ఈ పొడిని



రోజూ తీసుకుంటే రోగ నిరోధక శక్తి పెరుగు తుంది. ముఖ్యంగా సీజనల్ వ్యాధుల నుంచి బయట పడవచ్చు. దగ్గు, జలుబు నుంచి త్వరగా ఉపశమనం లభిస్తుంది. మునగాకుల్లో మెగ్నిషియం, ఐరన్ సమృద్ధిగా ఉంటాయి. అందువల్ల రక్తం తయారవుతుంది. రక్తహీనత నుంచి బయట పడవచ్చు. మునగాకుల్లో ఫైబర్ సమృద్ధిగా ఉ ంటుంది. ఇది జీర్ణశక్తిని పెంచుతుంది. జీర్ణవ్యవస్థను శుభ్రం చేస్తుంది. దీంతో గ్యాస్, అసిడిటీ, కడుపు ఉబ్బరం, మలబద్దకం వంటి జీర్ణ సమస్యలు తగ్గుతాయి. అధ్యయనాల్లో మునగ పొడి డయాబెటిస్ ఉన్నవారిలో రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను ఎక్కువగా తగ్గించింది. మునగపొడిలో ఎక్కువగా విటమిన్స్, ఫ్లేవనాయిడ్స్, ఆల్కలాయిడ్స్, ఇతర ముఖ్య బయోయాక్టివ్ సమ్మేళనాలు ఉన్నాయి. ఇవన్నీ కూడా డయాబెటిస్, ఇన్సులిన్ నిరోధకత, నాన్ ఆల్కహాలిక్ లివర్ డిసీజ్, క్యాన్సర్, ఇన్ఫ్లమేషన్ వంటి సమస్యల్ని తగ్గించడంలో హెల్ప్ చేస్తాయి. ఈ పొడితో కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గిపోతాయి. బీపీ అదుపు లోకి వస్తుంది. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. శరీరంలో రక్త సరఫరా మెరుగు పడుతుంది. చిన్నారులకు సైతం మునగా కు పొడిని ఇవ్వవచ్చు. మునగాకు పొడిని తినడం కూడా కష్టంగా ఉంటే దాన్ని ఏదైనా ఇతర పదా ర్థంతో కలిపి తినవచ్చు. లేదా రోజూ అన్నంలో మొదటి ముద్దలో తినవచ్చు. చిన్నారులకు పావు టీస్పూన్ మోతాదులో ఈ పొడిని ఇవ్వవచ్చు. పరిమితి మేరకు వినియోగిస్తే మునగాకు తో ఎన్నోఆరోగ్య పరమైన ప్రయోజనాలు పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు.

# సర్వరోగ నివారిణి ఈ 'చికెన్ సూప్'.. ఎలా తయారు చేసుకోవాలంటే..?

చలికాలం వచ్చిందంటే చాలు చాలా మందికి జలుబు, దగ్గు వస్తుంటాయి. అయితే చల్లని వాతావరణంలో వేడివేడిగా చికెన్ సూప్ తాగాలని చాలామందికి ఉంటుంది. మరి నోరూరించే ఈ చికెన్ సూప్ ను ఈజీగా ఎలా తయారు చేసుకోవాలి..? ఎక్కువ పదార్థాలు లేకుండానే స్పైసీ, అండ్ టేస్టీ చికెన్ సూప్ ను తయారు చేసుకునే విధానాన్ని ఇక్కడ చూడండి. చికెన్ సూప్ తయారు చేసుకోడానికి ముందుగా కావాల్సిన పదార్థాలను చూస్తే.. చికెన్ 300 గ్రాములు , నెయ్యి లేదా నూనె – 4 టేబుల్ స్పూన్ లు , ఉల్లిపాయ ఒకటి, సన్నగా తరిగిన క్యారెట్ ముక్కలు, కొత్తి మీర తగినంత, అల్లం వెల్లుల్లి పేస్ట్ కొద్దిగా, ఉప్పు రుచికి సరిపడా, మిరియాల పొడి, సోయా సాస్, టమాటా సాస్, చిల్లీ సాస్, వెనిగర్కొద్దిగా, కార్న్ ఫ్లోర్, ఒక కోడి గుడ్డు తీసుకోవాలి. ఉ ల్లిపాయ, క్యారెట్ ను ముక్కలుగా కట్ చేసుకుని పక్కన పెట్టుకోవాలి. ఇక తయారీ విధానం చూస్తే.. ముందుగా స్టవ్ ఆన్ చేసి గిన్నె పెట్టుకోవాలి. అందులో నూనె పోసుకుని చికెన్ ముక్కలను వేసి బాగా వేయించుకోవాలి. చికెన్ మెత్తగా ఉ డికాక ఆ మిశ్రమాన్ని వేరొక ప్లేటులోకి తీసుకోవాలి. ఆ చికెన్ ను చిన్న చిన్న ముక్కలుగా కట్ చేసుకుని పక్కనపెట్టుకోవాలి.




తర్వాత మళ్లీ గిన్నె పెట్టి నెయ్యి లేదా నూనె పోసి చిన్నగా కట్ చేసి పెట్టుకున్న చికెన్ ముక్కలను వేసి వేయించుకోవాలి. ఆ తర్వాత ఆ మిశ్రమంలో ఉల్లిపాయ, క్యారెట్, తగినంత ఉప్పు వేసి బాగా కలుపుకుని పెద్ద మంటపై వేగనియ్యాలి. ఆ తర్వాత ఆ మిశ్రమంలో అల్లం వెల్లుల్లి పేస్టు వేసి బాగా మరిగించుకోవాలి. ఆ తర్వాత అందులో నీళ్లు పోసి మరోసారి బాగా మరిగించాలి. ఆ మిశ్రమంలోనే అప్పటికే సిద్ధం చేసిన మిరియాల పొడి, వెనిగర్, టమాటా సాస్, సోయా సాస్, చిల్లీ సాస్ లను వేసి బాగా కలుపుకోవాలి. అలా కొద్దిసేపు మరిగాక అందులో ఒక ఎగ్ కొట్టాలి. అలా రెండు నిమిషాలు ఉడికించుకున్నాక.. అందులో కార్న్ ఫ్లోర్ వాటర్ వేసి మరో 5 నిమిషాల పాటు ఉడికించుకోవాలి. చివర్లో కొత్తిమీర తరుగు వేస్తే చికెన్ సూప్ రెడీ అయినట్టే..

# గోంగూర శనగపప్పు కూరతో బరువు తగ్గుతారు.. ఇలా ట్రై చెయ్యండి!


ప్రతిరోజు మనం తినే కూరలు మనకు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను చేకూరుస్తాయి. అయితే కూరలను తినేటప్పుడు ఏ కూరలతో ఎక్కువ మన శరీరానికి పోషకాలు వస్తాయి? ఏ కూరలు మన ఆరోగ్య ప్రయోజనాలకు దోహదం చేస్తాయి? వంటి అనేక విషయాలను తెలుసుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరి పైన ఉ ంటుంది. ముఖ్యంగా ఆకుకూరలలో గోంగూర కు ఒక విశేషమైన స్థానం ఉంది. గోంగూర శనగపప్పు కూర గోంగూర విటమిన్ సి తో పుష్కలంగా ఉండి మన శరీరానికి కావలసిన పోషకాలను అందిస్తుంది. ఇక అటువంటి గోంగూరతో, శనగపప్పును కలిపి వండి తింటే రుచికి రుచి, ఆరోగ్యానికి ఆరోగ్యం. మరి గోంగూర శనగపప్పు కూరని ఏ విధంగా వండాలి అనేది తెలుసుకుందాం. కావలసిన పదార్థాలు గోంగూర – రెండు కట్టలు శనగపప్పు – 100 గ్రాములు ఉల్లిపాయ – పెద్దది ఒకటి పచ్చిమిరపకాయలు – 5 పసుపు – హాఫ్ స్పూను ఉప్పు – రెండు టేబుల్ స్పూన్లు కారం – రెండు టేబుల్ స్పూన్లు నూనె – రెండు టేబుల్ స్పూన్లు పోపు గింజలు – ఒక స్పూను ఎండుమిరపకాయలు



– రెండు కరివేపాకు – రెండు రెమ్మలు వెల్లి పాయలు – 4 రెబ్బలు తయారీ విధానం మొదట గోంగూరను తొడిమలు లేకుండా చూసుకుని శుభ్రంగా కడుక్కోవాలి. 100 గ్రాముల శనగపప్పును ముందే నానబెట్టుకొని, తెంచుకున్న గోంగూరను, శనగపప్పును, కట్ చేసుకున్న ఉల్లిపాయలు, పచ్చిమిరపకాయలను కుక్కర్లో వేసి తగినంత నీరు పోసి నాలుగు విజిల్స్ వచ్చేవరకు ఉడికించాలి. ఆ తర్వాత కుక్కర్ ను దించి ఉడికిన గోంగూర శనగపప్పును మెదుపుకోవాలి. అందులో అరస్పూను పసుపు, రెండు స్పూన్ల ఉప్పు, రెండు స్పూన్ల కారం వేసుకోవాలి. గోంగూర శనగపప్పు పోపుతోనే టేస్ట్ ఆపై కలిపి మళ్లీ స్టౌ పైన పెట్టి సన్న సెగ మీద ఉడికించాలి. ఇక మరొక పొయ్యి మీద ఒక పాన్ పెట్టుకుని అందులో నూనె పోసి, నూనె వేడయ్యాక రెండు ఎండు మిరపకాయలను తుంచి వేసుకొని, పోపు గింజలు కూడా వేసి కొంచెం కలర్ మారేవరకు వేయించాలి. ఆపై అందులో నాలుగు వెల్లిపాయ రెబ్బలను ఒలిచి కచ్చాపచ్చాగా దంచి వేసుకోవాలి. గోంగూర శనగపప్పుతో ఈ ఆరోగ్య ప్రయోజనాలు ఆపై కరివేపాకు వేసి కరివేపాకు కూడా వేగిన తర్వాత ఈ పోపును గోంగూర శనగపప్పు ఉడుకుతున్న దానిలో కలుపుకోవాలి. బాగా కలుపుకొని ఒక రెండు నిమిషాలు ఉడికించిన తర్వాత స్టవ్ ఆఫ్ చేసి సర్వ్ చేసుకోవాలి. ఈ గోంగూర శనగపప్పు కూర తింటే మన శరీరానికి క్యాల్షియం, మెగ్నీషియం, భాస్వరం వంటి ఖనిజాలు అందుతాయి. ఎముకలు బలోపేతం అవుతాయి. బరువు తగ్గాలంటే ఇలాంటి కూరలే తినాలి కూరలో విటమిన్ సి పుష్కలంగా ఉండటం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, ఐరన్, ఫోలిక్ ఆమ్లం వంటి పోషకాలు శరీరానికి అవసరమైన శక్తిని ఇస్తాయి. ఆకలిని తగ్గించి బరువు తగ్గాలనుకునే వారికి ఇటువంటి కూరలు చాలా బాగా ఉపయోగపడతాయి.

# ఈ లక్షణాలు కనిపిస్తున్నాయా, కిడ్నీలో స్టోన్స్ వస్తున్నట్లే – ఇలా చేయండి..!!

కిడ్నీలు. పేరుకుపోయే వ్యర్థాలను కిడ్నీలు ఎప్పటికప్పుడు బయటకు పంపిస్తాయి. ఆ వ్యర్థాలు పూర్తిగా బయటకు వెళ్లకపోతే దీర్ఘకాలంలో అవే వ్యర్థాలు కిడ్నీల్లో స్టోన్లుగా మారుతాయి. ఇవి మనకు నొప్పిని, విపరీతమైన ఇబ్బందిని కలగజేస్తాయి. అయితే కిడ్నీ స్టోన్లు ఏర్పడే సమయంలోనే మన శరీరం మనకు పలు లక్షణాలను, సంకేతాలను తెలియజేస్తుంది. వాటిని జాగ్రత్తగా పరిశీలించడం ద్వారా స్టోన్స్‌ను ముందే తొలగించుకోవచ్చు. దీంతో పరిస్థితి తీవ్రతరం కాకుండా ముందుగానే గుర్తించి కిడ్నీలను కాపాడుకునే అవకాశాలు ఉంటాయి. కిడ్నీలో రాళ్లు ఏర్పడటం వెనుక అనేక కారణాలు ఉంటాయి. శరీరంలో ఉ త్పత్తి అయ్యే మూత్రం లో క్యాల్షియం, ఆగ్జలేట్స్, యూరిక్ యాసిడ్ వంటి మినరల్స్, సమ్మేళనాలు ఉంటాయి. అయితే నీళ్లను సరైన మోతాదులో తాగితే వీటిని కిడ్నీలు బయటకు పంపిస్తాయి. కానీ ఇవి కిడ్నీల్లో అధికం గా చేరితే ఎప్పటికప్పుడు బయటకు వెళ్లకపోతే దీర్ఘకాలంలో అవి స్టోన్స్‌గా మారుతాయి. ఎక్కువగా క్యాల్షియం, ఆగ్జలేట్ స్టోన్లు



కిడ్నీల్లో ఏర్పడుతాయి. కిడ్నీ స్టోన్లు ఏర్పడుతున్న సమయం లో శరీరం పలు సంకేతాలను తెలియజేస్తుంది. కిడ్నీ స్టోన్లు ఉన్నవారిలో తరచూ జ్వరం వస్తుంది. కొద్ది రోజుల పాటు ఉండి తగ్గుతుంది. మళ్లీ కొన్ని రోజులకు వస్తుంది. కిడ్నీ స్టోన్లు ఉంటే బొడ్డుకు కింది భాగంలో రెండు వైపులా లేదా అదే ప్రాంతంలో వెనుక వైపు కూడా నొప్పి ఉంటుంది. కూర్చున్నప్పుడు, నిలబడినప్పుడు లేదా వంగినప్పుడు ఈ నొప్పి మరింత ఎక్కువవుతుంది. ఆ ప్రాంతంలో సూదుల తో పొడిచినట్లు నొప్పి వస్తుంది. కిడ్నీ స్టోన్లు ఉన్నవారిలో కొందరికి వికారంగా అనిపిస్తుంది.కొందరికి వాంతులు కూడా అవుతాయి. కొన్ని రకాల పదార్థాల వాసనలు చూస్తే పొట్టలో తిప్పినట్లు అవుతుంది. కిడ్నీ స్టోన్లు ఉంటే తల తిరిగినట్లు కూడా అనిపిస్తుంది. స్పృహ తప్పి పడిపోతామమో నని కూడా అనిపిస్తుంది. మూత్ర పిండాల్లో రాళ్లు ఉన్నవారు మూత్ర విసర్జన చేస్తే మూత్రం దుర్వాసన వస్తుంది. మూత్రంలో నురుగు కూడా కనిపిస్తుంది. మూత్రం ముదురు రంగులో వస్తుంది. కొందరికి మూత్ర విసర్జన సమయంలో రక్తం కూడా పడుతుంది. కిడ్నీ స్టోన్లు ఉంటే నిరంతరాయంగా వెన్ను నొప్పి కూడా వస్తుంది. ఈ లక్షణాలు ఎవరిలో అయినా ఉంటే ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే డాక్టర్‌ను కలిసి పరీక్షలు చేయించుకోవాలి. ఎక్స్‌రే, స్కానింగ్, రక్తం, మూత్రం వంటి పరీక్షల ద్వారా కిడ్నీ స్టోన్లు ఉన్నాయో లేదో నిర్ధారిస్తారు. కిడ్నీ స్టోన్లు ఉంటే డాక్టర్లు మందులను ఇస్తారు. వాటిని క్రమం తప్పకుండా వాడాల్సి ఉంటుందినిమ్మ, నారింజ వంటి సిట్రస్ ఫలాలను అధికంగా తింటుంటే కిడ్నీ స్టోన్లు కరుగుతాయి. తర్బూజా, కీరదోస, పుచ్చకాయలు, ద్రాక్ష పండ్లు, బొప్పాయి, దానిమ్మ, పైనాపిల్, కివి, అరటి పండ్లు వంటి పండ్లను రోజూ తింటుంటే ప్రయోజనం ఉంటుంది.

# పచ్చి మిరపకాయల పచ్చడితో ఇమ్యూనిటీ బూస్ట్.. చేసే విధానమిదే!

పచ్చిమిరపకాయలు మన శరీరానికి ఎంతో మేలును చేస్తాయి. పచ్చిమిరపకాయలను తింటే శరీరంలో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది శరీరానికి కావలసిన విటమిన్లు ఖనిజాలు అందుతాయి. చర్మానికి కూడా పచ్చిమిరపకాయలు ఎంతో మేలు చేస్తాయి. అటువంటి పచ్చిమిరపకాయల తోటి పచ్చి మిరపకాయల పచ్చడి ఏవిధంగా చేయాలో ఈరోజు తెలుసుకుందాం. పచ్చిమిరపకాయల పచ్చడి తింటే ఆరోగ్యం జలుబు, జ్వరం, దగ్గు, గొంతు నొప్పి వంటి సమస్యలతో ఇబ్బంది పడేవారు వేడివేడి అన్నంలో పచ్చిమిరపకాయల పచ్చడి వేసుకుని తింటే నోటికి రుచి తెలుస్తుంది. ఇది మన ఆరోగ్య మెరుగుదలకు కూడా దోహదం చేస్తుంది. మరి అటువంటి పచ్చిమిరపకాయల పచ్చడిని తయారు చేయడానికి మనకు కావలసిన పదార్థాలు విషయానికొస్తే.. మరిన్ని కనుగొనండి పచ్చడితో పచ్చడి ఆరోగ్యాన్ని ఆరోగ్యానికి ఆరోగ్య ఆరోగ్యం విద్య ఉద్యోగ సమాచారం తయారీకి కావాల్సిన పదార్థాలు పచ్చిమిరపకాయలు– పావు కిలో చింతపండు– ఒక ఉసిరికాయ సైజంత జీలకర్ర – రెండు టేబుల్ స్పూన్లు ధనియాలు– రెండు టేబుల్ స్పూన్లు వెల్లి పాయలు– ఆరేడు రెబ్బలు ఉల్లిపాయ– మీడియం సైజు ఉప్పు– రుచికి తగినంత నూనె – మూడు టేబుల్ స్పూన్లు తయారు చేసే విధానం ముందుగా ఒక పాన్ లో మూడు టేబుల్ స్పూన్ల నూనె వేసి, వేడి అయిన తర్వాత తొడిమలు తీసి శుభ్రంగా కడిగిన పచ్చిమిరపకాయలను అందులో వేయాలి. దాంతోపాటు ఉ సిరికాయ సైజు చింతపండును కూడా అందులో వేసి వేయించాలి. పచ్చిమిరపకాయలు బాగా మగ్గిన తర్వాత స్టవ్ ఆఫ్ చేయాలి. మిక్సీలో గాని, రోట్లో గాని పచ్చడిని నూరుకోవాలి. పచ్చడి ఇలా చేస్తే రుచి, ఆరోగ్యం కూడా నూనెలో



వేయించిన పచ్చిమిరపకాయలు చింతపండుతో పాటు జీలకర్ర, ధనియాలు, వెల్లి పాయలు ఉప్పు వేసి గ్రైండ్ చేసుకోవాలి. ఆపై అందులో చిన్నగా కట్ చేసిన ఉల్లిపాయ ముక్కలను కలిపి వేడివేడి అన్నంలో వేసుకుని తింటే నోటికి రుచి తెలుస్తుంది. అంతేకాదు పచ్చిమిరపకాయల పచ్చడి శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచి మన మెటబాలిజం ను మెరుగుపరుస్తుంది.జీవక్రియను, జీర్ణ క్రియను పెంచే పచ్చిమిర్చి పోషకాల సమ్మేళనం పచ్చిమిరపకాయల లోని క్యాప్సైసిన్ అనే సమ్మేళనం మన మెటబాలిజంను పెంచడానికి దోహదం చేస్తుంది. ఇది మన జీర్ణక్రియను కూడా పెంచుతుంది. పచ్చిమిరపకాయలలో ఉండే పోషకాల కారణంగా పచ్చి మిర్చి పచ్చడి కూడా ఆరోగ్యాన్ని ఇస్తుంది. పచ్చి మిరపకాయలలో విటమిన్ అ, విటమిన్ ం, ఐరన్, కాపర్, పొటాషియం, నియాసిన్, ఫోలేట్, ఫైబర్ వంటి పోషకాలు అధికంగా ఉంటాయి. పచ్చి మిర్చితో ఈ లాభాలు కూడా పచ్చి మిరపకాయలు రోగనిరోధక శక్తిని పెంచడం, కంటి ఆరోగ్యానికి మేలు చేస్తాయి. చర్మ ఆరోగ్యానికి తోడ్పడతాయి. జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి.

# స్పోర్ట్స్ న్యూస్


## ఫ్రెంచ్ ఓపెన్: సంచలనం సృష్టించిన ప్రవాసాంధ్రుడు



ఫ్రెంచ్ ఓపెన్ టోర్నీలో భారతీయ మూలాలున్న నిశేష్ బసవరెడ్డి సంచలన విజయం సాధించాడు. పారిస్ వేదికగా జరిగిన తొలి రౌండ్‌లో ఏడో సీడ్ ఆటగాడు టేలర్ ఫ్రిట్జ్‌పై ఘన విజయం సాధించి రెండో రౌండ్‌కు దూసుకెళ్లాడు. అమెరికా తరపున 21 ఏళ్ల నిశేష్ వైల్డ్ కార్డ్ ఎంట్రీతో బరిలోకి దిగాడు. టేలర్‌పై 7-6 (5), 7-6 (5), 6-7 (9), 6-1 తేడాతో నిశేష్ విజయం సాధించి అందరి దృష్టిని ఆకర్షించాడు. దీంతో నిశేష్ బసవరెడ్డి ఒక్కసారిగా వార్తల్లో నిలిచాడునిశేష్ రెడ్డి 2005 మే 5న కాలిఫోర్నియాలోని న్యూపోర్ట్ బీచ్‌లో జన్మించాడు. సాయి ప్రసన్న, మురళీకృష్ణ అతడి తల్లిదండ్రులు. అయితే ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు వారి స్వస్థలం. కాగా 1999లో అమెరికా వెళ్లి అక్కడే స్థిరపడ్డారు. నిశేష్ చిన్న వయసులోనే తన తండ్రి టెన్నిస్ పరిచయం చేశాడు. కోచ్ బ్రయాన్ స్మిత్ వద్ద శిక్షణ పొందాడు. మాజీ ప్రపంచ నంబర్ 1 డబుల్స్ ప్లేయర్ రాజీవ్ రామ్ మార్గదర్శకత్వం కూడా నిశేష్‌కు లభించింది. 2022లో జరిగిన యూఎస్ ఓపెన్‌లో నిశేష్.. ఓజాన్ బారిస్‌తో కలిసి.. బాయ్స్ డబుల్స్ టైటిల్ గెలుచుకున్నాడు. ఇలా.. జూనియర్ సర్క్యూట్‌లో తొలిసారిగా అందరి దృష్టినీ ఆకర్షించాడు. 2023లో ఐటీఎఫ్ జూనియర్ ర్యాంకింగ్స్‌లో ప్రపంచ నంబర్-3 స్థానానికి చేరుకున్నాడు. అలాగే ఏటీపీ ఛాలెంజర్ టూర్ 2024 సీజన్‌లోనూ అద్భుతమైన ప్రదర్శన కనబర్చాడు. రెండు ఏటీపీ ఛాలెంజర్ టైటిళ్లు గెలిచి టెన్నిస్ ప్రపంచంలో తన ముద్ర వేశాడు. 2025లో ఆస్ట్రేలియన్ ఓపెన్ ద్వారా గ్రాండ్ స్లామ్ అరంగేట్రం చేసిన నిషేశ్.. తొలి మ్యాచ్‌లోనే దిగ్గజ ఆటగాడు జకోవిచ్‌పై తొలి సెట్ గెలిచి అందరినీ ఆశ్చర్యపరిచాడు. ఇప్పుడు ఫ్రెంచ్ ఓపెన్‌లో టేలర్ ఫ్రిట్జ్‌ను ఓడించడం ద్వారా మరోసారి తన సత్తా చాటాడు.

## ఫిఫా ప్రపంచ కప్‌నకు ముందు గాయపడ్డ మెస్సి!


ఫిఫా ప్రపంచ కప్ 2026 మరికొద్ది రోజుల్లో ప్రారంభం కానుంది. ఈ మెగా టోర్నీకి ముందు అర్జెంటీనా జట్టుకు ఆందోళన కలిగించే వార్త వెలుగులోకి వచ్చింది. స్టార్ ఫుట్‌బాల్ ప్లేయర్ లియోనెల్ మెస్సి గాయపడినట్లు సమాచారం. ఆదివారం ఫిలడెల్ఫియా యూనియన్‌తో జరిగిన లీగ్ మ్యాచ్‌లో ఇంటర్ మియామి తరపున ప్రాతినిధ్యం వహిస్తోన్న మెస్సి అనూహ్యంగా మైదానాన్ని వీడాడు. మ్యాచ్ ముగియడానికి ముందే మెస్సి తన ఎడమ కాలి వెనక భాగాన్ని పట్టుకుని అసౌకర్యంగా కనిపించాడు. అనంతరం సబ్‌స్టిట్యూట్ ప్లేయర్‌ను బరిలోకి దింపి.. మెస్సి మైదానాన్ని వీడాడు. ఈ విషయంపై ఇంటర్ మియామి కోచ్ గిల్లెర్మో హోయోస్ స్పందించారు. మెస్సి ఆరోగ్య పరిస్థితిపై వైద్య నివేదిక రావాల్సి ఉందని పేర్కొన్నారు. 'మెస్సి బాగా అలసిపోయాడు. వర్షం కారణం మైదానం కఠినంగా మారింది. అలాంటి పరిస్థితుల్లో ఎలాంటి రిస్క్ తీసుకోవడం సరైంది కాదు. అందుకే ముందు జాగ్రత్త చర్యగా మెస్సిని బయటికి పిలిచాం' అని వెల్లడించారు. కాగా మెస్సి కొంతకాలంగా కండరాల సమస్యలతో ఇబ్బంది పడుతున్న సంగతి తెలిసిందే. ఈ ఏడాది ప్రీ సీజన్ సమయంలో కూడా కొన్ని మ్యాచ్‌లకు దూరమయ్యాడు. ఇలాంటి పరిస్థితుల్లో మెస్సికి తీవ్ర గాయమైతే.. ప్రపంచ కప్ టైటిల్‌ను నిలబెట్టుకోవాలనుకుంటున్న అర్జెంటీనాకు అది పెద్ద ఎదురుదెబ్బగా మారే అవకాశం



ఉంది.కాగా జూన్ 11 నుంచి ఫిఫా వరల్డ్ కప్ ప్రారంభం కానుంది. ఈ టోర్నీకి కెనడా, మెక్సికో, యూఎస్ఏ ఆతిథ్యం ఇవ్వనున్నాయి. అర్జెంటీనా తమ తొలి మ్యాచ్‌ను జూన్ 16న అల్జీరియాతో ఆడనుంది. వచ్చే వారం అర్జెంటీనా జట్టును ప్రకటించనుండగా, ఆ తర్వాత అమెరికాలో హోండురాస్, ఐస్‌లాండ్ జట్లతో సన్నాహక మ్యాచ్‌లు ఆడనుంది.

## ప్లే ఆఫ్స్‌లో నువ్వానేనా.. రెండోసారి విజేత ఎవరయ్యేను..?

ఐపీఎల్ పంతొమ్మిదో సీజన్ లీగ్ దశలో అదరగొట్టిన నాలుగు జట్లు ప్లే ఆఫ్స్(ఎఖఒ ఖశ్రీజీఎ ూటటబ) పోరుకు సిద్ధమయ్యాయి. ఇప్పటికే ఓసారి టైటిల్‌ను కొల్లగొట్టిన నాలుగు జట్లు రెండోసారి విజేతగా నిలిచేందుకు సర్వశక్తులు ఒడ్డనున్నాయి. క్వాలిఫయర్ 1లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, గుజరాత్ టైటాన్స్.. ఎలిమినేటర్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్ అమీతుమీ తేల్చుకోనున్నాయి. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో మెరుగ్గా రాణించిన ఈ నాలుగు జట్లు కీలకమైన నాకౌట్ దశలో గెలుపే లక్ష్యంగా ఆడనున్నాయి. మగళవారం నుంచి నాకౌట్ సమరం మొదలవ్వనుండగా.. ఆర్సీబీ, గుజరాత్, సన్‌రైజర్స్, రాజస్థాన్ బలాబలాలు ఏంటో చూద్దాం.ఐపీఎల్ -19వ సీజన్ తుది అంకానికి చేరుకుంది. ఉత్కంఠ పోరాటాలు, ఆఖరి ఓవర్ థ్రిల్లర్‌లతో రంజుగా సాగిన లీగ్ దశ ముగియడంతో ప్లే ఆఫ్స్ సందడికి తెరలేవనుంది. గెలిస్తే ముందుకు.. ఓడితే ఇంటికి సూత్రం వర్తించనుండగా టైటిల్‌పై కన్నేసిన నాలుగు జట్లు గెలుపు వ్యూహాల్లో మునిగిపోయాయి. ఒకరిద్దరిపై కాకుండా సమిష్టిగా రాణిస్తేనే రెండోసారి ఛాంపియన్ అయ్యే అవకాశం ఉన్నందున.. ఏ పొరపాటుకు తావివ్వొద్దని ఆర్సీబీ, గుజరాత్, సన్‌రైజర్స్, రాజస్థాన్ భావిస్తున్నాయి.తొలి టైటిల్ కోసం 18 ఏళ్లు నిరీక్షించిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఖీసీఎ) రెండో ట్రోఫీని పట్టేయాలని ఉవ్విళ్లూరుతోంది. డిఫెండింగ్ ఛాంపియన్‌గా 19వ సీజన్‌లో అడుగు పెట్టిన ఆర్సీబీ.. టాపార్డర్ విధ్వంసం, స్వింగ్ కింగ్ భువనేశ్వర్ విజృంభణతో 9 విజయాలతో టాప్‌లో నిలిచింది. ప్రతిసీజన్‌లో కుర్రాడిలా చెలరేగే విరాట్ కోహ్లీ(557 పరుగులు) ఈసారి పరుగుల వరద పారించగా.. మూడో స్థానంలో దేవ్‌దత్ పడిక్కల్, రజత్ పటిదార్ కెప్టెన్ ఇన్నింగ్స్‌లతో బెంగళూరును నిలబెడుతున్నాంఓపెనర్‌గా వెంకటేశ్ అయ్యర్ రాణించగా.. ఆల్‌రౌండర్ కృనాల్ పాండ్యా(73, ముంబై ఇండియన్స్‌పై), టిమ్ డేవిడ్(70, చెన్నై సూపర్ కింగ్స్‌పై )లు ఒకట్రెండు మ్యాచుల్లో మెరిశారు. బౌలింగ్‌లో భువనేశ్వర్ పవర్ ప్లేలో నిప్పులు చెరుగుతున్నాడు. 24 వికెట్లతో పర్పుల్ క్యాప్ రేసులో ముందున్న భువి.. క్వాలిఫయర్ 1లో కీలకం కానున్నాడు. హేజిల్‌వుడ్ సైతం ప్రత్యర్థులను వణికిస్తుండగా.. రసిక్ దార్ సలాం సైతం వికెట్ల వేటతో యశ్ దయాల్ లేని లోటును భర్తీ చేయడం బెంగళూరుకు కలిసొచ్చింది.అరంగేట్రం సీజన్ 2022లో హార్దిక్ పాండ్యా కెప్టెన్సీలో ఐపీఎల్ ట్రోఫీని ఒడిసిపట్టిన గుజరాత్ టైటాన్స్‌రెండో కప్‌ను తన్నుకుపోవాలనే కసితో ఉంది. ఈసారి కెప్టెన్ శుభ్‌మన్ గిల్(616 పరుగులు) జట్టును ముందుండి నడిపిస్తుండగా.. తమిళ తంబీ సాయి సుదర్శన్(638 పరుగులు) బ్యాటింగ్ యూనిట్‌కు వెన్నెముకలా నిలుస్తున్నాడు. ఆరెంజ్ క్యాప్ రేసులో ఇద్దరూ ఒకట్రెండు స్థానాల్లో ఉన్నారంటే ఏ స్థాయిలో చెలరేగుతున్నారో అర్థమవుతుంది.



## ముంబై పతనం.. హార్దిక్ కెప్టెన్సీపై పొలార్డ్ కీలక వ్యాఖ్యలు



: ఐదుసార్లు ఛాంపియన్ ముంబై ఇండియన్స్.. ఈ ఐపీఎల్ సీజన్లో ఘోర ప్రదర్శనతో అభిమానులను తీవ్ర నిరాశకు గురిచేసింది. 14 మ్యాచ్‌ల్లో కేవలం నాలుగింట గెలిచి పాయింట్ల పట్టికలో తొమ్మిదో స్థానంలో నిలిచింది. భారీ అంచనాలతో బరిలోకి దిగిన ముంబై లీగ్ దశలోనే నిష్క్రమించడంతో హార్దిక్ పాండ్యా నాయకత్వంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. 2024లో ఎంఐ బాధ్యతలు చేపట్టిన హార్దిక్.. రెండుసార్లు ప్లేఆఫ్స్‌కు జట్టును చేర్చడంలో విఫలమయ్యాడు. దీంతో అతడి కెప్టెన్సీ భవితవ్యంపై సందేహాలు రేకెత్తుతుండగా.. తాజాగా ఆ జట్టు కోచ్ కీరన్ పొలార్డ్ చేసిన వ్యాఖ్యలు ఈ చర్చకు బలాన్ని చేకూరుస్తున్నాయి.రాజస్థాన్ రాయల్స్‌పై ముంబై ఓటమి అనంతరం పొలార్డ్ మాట్లాడుతూ.. 'హార్దిక్ కెప్టెన్సీ ఆశించిన స్థాయిలో లేదు. యాజమాన్యం కోరుకున్న ఫలితాలు రాలేదు. అతడికి జట్టును విజయవంతంగా నడిపించేందుకు అవసరమైన అన్ని అవకాశాలు ఇచ్చాం. కానీ అతను ఆశించిన మేర రాణించలేకపోయాడు' అని పొలార్డ్ అన్నాడు. అయితే.. ఈ ఓటములకు హార్దిక్ ఒక్కడినే కారణంగా భావించలేమని పొలార్డ్ పేర్కొన్నాడు. జట్టంతా కలసికట్టుగా ప్రయత్నించిందని.. ఆటలో గెలుపోటములు సహజమని, ఎవరినీ వేలెత్తి చూపే పరిస్థితి లేదని చెప్పుకొచ్చాడు. హార్దిక్ కూడా తనవంతు ప్రయత్నంచేశాడని, కానీ ఫలితాలు అనుకూలంగా రాలేదని అంగీకరించాడు.ఇక.. జట్టులో మార్పులేమైనా ఉంటాయా అనే ప్రశ్న ఎదురవగా.. భావోద్వేగ నిర్ణయాలు తీసుకునేందుకు ఇది సమయం కాదని పొలార్డ్ సమాధానమిచ్చాడు. టీమ్ మేనేజ్మెంట్ అన్నీ ఆలోచించి నిర్ణయం తీసుకుంటుందన్నాడు. కాగా వెన్నునొప్పి కారణంగా 4 మ్యాచ్‌లకు దూరమైన పాండ్యా.. 10 ఇన్నింగ్స్‌లో కలిపి 206 పరుగులు చేశాడు. బౌలింగ్‌లోనూ తీవ్రంగా నిరాశపరుస్తూ కేవలం 4 వికెట్లే తీయగలిగాడు. పాండ్యాతో పాటు ప్రధాన ఆటగాళ్లు సూర్యకుమార్ యాదవ్, జస్‌ప్రీత్ బుమ్రా తేలిపోవడం ముంబై ఇండియన్స్‌పై తీవ్ర ప్రభావం చూపింది.

## ఐపీఎల్: కేకేఆర్ కెప్టెన్సీ వివాదంపై రహానె ఏమన్నాడంటే..!




ఐపీఎల్ 2026లో కోల్‌కతా నైట్ రైడర్స్ ఆశించిన స్థాయిలో రాణించలేకపోయింది. టోర్నీ ఆరంభంలో వరుసగా మ్యాచ్‌లు ఓడిపోతూ వచ్చిన కేకేఆర్.. ఆ తర్వాత పుంజుకుంది. ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధిస్తుందనే భావించారంతా! కానీ కీలక మ్యాచుల్లో ఓడి టోర్నీ నుంచి ఎలిమినేట్ అయింది. అయితే వరుస ఓటముల నేపథ్యంలో కెప్టెన్ అజింక్య రహానెను కెప్టెన్సీ బాధ్యతల నుంచి తప్పించాలనే డిమాండ్లు వచ్చాయి. అతడి పేలవ ప్రదర్శన, కెప్టెన్సీ వల్లే జట్టు ఓడిపోతుందంటూ విమర్శించారు. అయితే కెప్టెన్సీ విషయంపై రహానె స్పందించాడు.'జట్టు కష్టాల్లో ఉన్నప్పుడు వెనక్కి తగ్గడం నా స్వభావం కాదు. అలాంటి సమయంలోనే వ్యక్తిత్వం బయటపడుతోంది. నాపై ఎన్ని విమర్శలు వచ్చినా పట్టించుకోలేదు. జట్టు వరుస పరాజయాలతో తీవ్ర ఒత్తిడిలో ఉన్న సమయంలో కెప్టెన్సీని వదిలేయాలనే ఆలోచన నాకెప్పుడూ రాలేదు. నేను జట్టు కోసం పోరాడుతూనే ఉంటాను. సీజన్ ప్రారంభంలో తొలి ఆరు మ్యాచుల్లో ఐదింట్లో ఓడి పాయింట్ల పట్టికలో చివరి స్థానానికి పడిపోయాం. అయితే ఆ తర్వాతి ఎనిమిది మ్యాచుల్లో ఆరు విజయాలు సాధించి ప్లే ఆఫ్స్ రేసులోకి వచ్చాం. అయితే చివరికి అర్హత సాధించలేకపోయినా మా జట్టు ప్రదర్శన పట్ల నేను గర్వపడుతున్నా. గతం, భవిష్యత్తు గురించి ఆలోచించడం చాలా సులువు. కానీ ప్రస్తుతం ఎలా గడుస్తుందనేదే ముఖ్యం. పరిస్థితులు ఎప్పుడైనా మారొచ్చు. ఈ సీజన్‌లో గాయాల కారణంగా కీలక ప్లేయర్లు దూరమవ్వడం జట్టుకు పెద్ద దెబ్బగా మారింది. అయినప్పటికీ యువ ప్లేయర్లు అద్భుతంగా రాణించారు. అనుకుల్ రాయ్, కార్తిక్ త్యాగి.. వంటి ప్లేయర్ల ప్రయాణానికి ఇది కేవలం ఆరంభం మాత్రమే' అని రహానె వెల్లడించాడు.

## కేఎల్ రాహుల్ అరుదైన రికార్డు.. ఐపీఎల్ చరిత్రలోనే తొలి ప్లేయర్‌గా..!

ఐపీఎల్ 2026లో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు ఆశించిన స్థాయిలో రాణించలేదు. కానీ స్టార్ ఓపెనర్ కేఎల్ రాహుల్ మాత్రం తన బ్యాట్‌తో అద్భుతమైన ప్రదర్శనలు చేశాడు. కోల్‌కతా నైట్ రైడర్స్‌తో జరిగిన చివరి లీగ్ మ్యాచ్‌లో మెరుపు ఇన్నింగ్స్ ఆడిన కేఎల్ రాహుల్.. ఓ అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు.ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో కేఎల్ రాహుల్.. 30 బంతుల్లో 60 పరుగులు చేశాడు. ఇందులో 4 సిక్సర్లు ఉన్నాయి. దీంతో ఈ సీజన్‌లో మొత్తంగా 31 సిక్సర్లు నమోదు చేశాడు. ఈ క్రమంలో ఐపీఎల్ చరిత్రలో అత్యధిక ఫ్రాంచైజీల తరపున సీజన్‌లో కనీసం 30 సిక్సర్లు బాదిన తొలి ప్లేయర్‌గా నిలిచాడు. ఇంతకుముందు పంజాబ్ కింగ్స్ తరపున 2018, 2021 సీజన్లలో 31, 30 సిక్సర్లు బాదాడు. ఆ తర్వాత లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ తరపున 2022లో 30 సిక్సర్లు నమోదు చేశాడు. ఇప్పుడు ఢిల్లీ క్యాపిటల్స్‌తో మరోసారి అదే ఘనతను అందుకుని అరుదైన ఫీట్ సాధించాడు.ఇదిలా ఉంటే, ఈ సీజన్‌ను ఢిల్లీ క్యాపిటల్స్ విజయంతో ముగించింది. కేకేఆర్‌పై 40 పరుగుల తేడాతో గెలుపొందింది. 14 పాయింట్లతో టోర్నీ నుంచి




నిష్క్రమించింది. అయితే కేఎల్ రాహుల్ మాత్రం ఈ సీజన్‌లో అద్భుమైన ప్రదర్శన కనబర్చాడు. మొత్తంగా 14 ఇన్నింగ్స్‌ల్లో 593 పరుగులు చేశాడు. ఇందులో ఐదు హాఫ్ సెంచరీలు, ఒక భారీ సెంచరీ ఉంది. పంజాబ్ కింగ్స్‌పై 152 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు.





# పెద్ది విజయంపైనే రామ్‌చరణ్ ఆశలు

## బుచ్చిబాబు దర్శకత్వానికి కూడా సవాలే




మెగా పవర్ స్టార్ రామ్ చరణ్.... ఆర్ఆర్ఆర్ తర్వాత గ్లోబల్ స్టార్‌గా ఎదిగిన ఆయనకు అంతర్జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు లభించింది. అయితే ఆ తరువాత వచ్చిన సినిమాలు మాత్రం ఆశించిన స్థాయిలో విజయాలు అందుకోలేకపోయాయి. దీంతో ఇప్పుడు చరణ్ కెరీర్‌లో రాబోయే రెండు ప్రాజెక్టులు అత్యంత కీలకంగా మారాయి. ఆచార్యలో కీలక పాత్ర పోషించినప్పటికీ ఆ చిత్రం ప్రేక్షకులను ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయింది. అనంతరం భారీ అంచనాల మధ్య విడుదలైన గేమ్ ఛేంజర్ కూడా బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితాన్ని ఇవ్వలేకపోయింది. స్టార్ దర్శకుడు, భారీ బ్జడెట్, భారీ తారాగణం ఉన్నప్పటికీ సినిమా ప్రేక్షకుల అంచనాలను పూర్తిగా అందుకోలేకపోయింది. దీంతో ఇప్పుడు అభిమానుల ఆశలన్నీ చరణ్ తదుపరి చిత్రం ‘పెద్ది‘పై నిలిచాయి. దర్శకుడు బుచ్చిబాబు సన తెరకెక్కిస్తున్న ఈ చిత్రం గ్రామీణ నేపథ్యంలో సాగే స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాగా రూపొందుతోంది. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్, గ్లింప్స్, పాటలు, టీజర్‌లకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వచ్చింది. ముఖ్యంగా చరణ్ మాస్ లుక్, రగ్గడ్ బాడీ లాంగ్వేజ్ అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. చాలా కాలం తర్వాత ఆయనను పూర్తి స్థాయి మాస్ పాత్రలో చూడబోతున్నామనే అంచనాలు అభిమానుల్లో కనిపిస్తున్నాయి. బుచ్చిబాబు తన తొలి చిత్రం ఉప్పెన తోనే దర్శకుడిగా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. భావోద్వేగాలను బలంగా తెరపై చూపించడంలో ఆయన ప్రత్యేక శైలి ఉందని సినీ విశ్లేషకులు చెబుతుంటారు. అదే ఎమోషనల్ టచ్ ‘పెద్ది‘లో కూడా కనిపించనుందనే టాక్ వినిపిస్తోంది. ఇక ‘పెద్ది‘ తర్వాత చరణ్ చేయబోయే సినిమా మరింత ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఎందుకంటే ఆ చిత్రానికి దర్శకత్వం వహించబోయేది సుకుమార్. ఇప్పటికే వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన రంగస్థలం ఇండస్ట్రీ హిట్‌గా నిలిచింది. ముఖ్యంగా చిట్టిబాబు పాత్రలో చరణ్ నటనకు భారీ ప్రశంసలు వచ్చాయి. ఆ సినిమా ఆయన కెరీర్‌లో కీలక మలుపుగా నిలిచింది. ఇప్పుడు మరోసారి అదే కాంబినేషన్ రిపీట్ అవుతుండటంతో అభిమానుల్లో అంచనాలు మరింత పెరిగాయి. ఒకవేళ ‘పెద్ది‘ భారీ విజయాన్ని అందుకుంటే ఆయన మాస్ ఇమేజ్ మరింత బలపడే అవకాశం ఉంది. ఆ తర్వాత సుకుమార్ సినిమా కూడా విజయవంతమైతే గ్లోబల్ స్టార్‌గా ఆయన మార్కెట్ మరింత విస్తరించే అవకాశాలు కనిపిస్తున్నాయి.






# అనిరుధ్‌తో లవ్‌లో కావ్య మారన్

## త్వరలోనే వెడ్డింగ్ అంటూ సోషల్ మీడియాలో చక్కర్లు



సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు ఓనర్ కావ్య మారన్‌కు సోషల్ మీడియాలో ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఐపీఎల్ మ్యాచ్‌ల సమయంలో ఆమె హావభావాలు, రియాక్షన్స్ తరచూ వైరల్ అవుతూ అభిమానుల్లో ప్రత్యేక గుర్తింపును సంపాదించాయి. అభిమానులు ప్రేమగా ‘కావ్య పాప‘ అని పిలుచుకునే ఆమెకు సంబంధించిన ఓ వార్త ప్రస్తుతం సోషల్ మీడియా, సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. కావ్య మారన్ త్వరలోనే వివాహ బంధంలోకి అడుగుపెట్టబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. అంతేకాదు, ప్రముఖ సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్‌తో ఆమె పెళ్లి జరగబోతుందనే వార్తలు పెద్ద ఎత్తున వైరల్ అవుతున్నాయి. అయితే ఈ ప్రచారం కొత్తది కాదు. గత ఏడాది నుంచే కావ్య మారన్, అనిరుధ్ మధ్య సాన్నిహిత్యం ఉందంటూ సోషల్ మీడియాలో పుకార్లు వినిపించాయి. ముఖ్యంగా ఇద్దరూ న్యూయార్క్‌లో కలిసి కనిపించారనే వార్తలు రావడంతో డేటింగ్ రూమర్స్ మరింత ఊపందుకున్నాయి. అప్పటి నుంచి వీరిద్దరి గురించి అనేక కథనాలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. ఇప్పుడు మరోసారి కొత్త ప్రచారం తెరపైకి వచ్చింది. కొన్ని మీడియా కథనాల ప్రకారం, ఇరువురి కుటుంబ సభ్యులు ఈ వివాహానికి అంగీకారం తెలిపారని, విదేశాల్లో వివాహం జరిపించే అవకాశాలపై చర్చలు జరుగు తున్నాయని సమాచారం. వివాహం అనంతరం చెన్నైలో ఘనంగా రిసెప్షన్ నిర్వహించే ఏర్పాట్లు కూడా జరుగుతున్నాయనే ప్రచారం నడుస్తోంది. ఇదిలా ఉండగా మరో ఆసక్తికర విషయం కూడా చర్చనీయాంశమైంది. అనిరుధ్‌కు కుటుంబ సంబంధాలు ఉన్న సినీ ప్రముఖులు ఈ వివాహం కోసం ప్రత్యేకంగా చొరవ తీసుకున్నారనే కథనాలు తమిళ మీడియా వర్గాల్లో వినిపిస్తున్నాయి. అయితే ఈ వార్తలపై ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. మరోవైపు కావ్య మారన్ క్రీడా, వ్యాపార వ్యవహారాల్లో చురుకుగా వ్యవహరిస్తున్నారు. అయితే ఇప్పటివరకు ఈ వివాహ వార్తలపై అటు కావ్య మారన్ కుటుంబం కానీ, ఇటు అనిరుధ్ వర్గాలు కానీ ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు.


# ఏపీఎఫ్డీసీ కమిటీలో పేట వాసులు




ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ అండ్ థియేటర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఏపీఎఫ్డీసీ నూతన కమిటీలో చిలకలూరిపేట ప్రాంతానికి అరుదైన గౌరవం దక్కింది. ఈ కమిటీలో ఈ ప్రాంతానికి చెందిన ముగ్గురు ప్రముఖులు డైరెక్టర్లుగా ఎంపికయ్యారు. డాక్టర్ కందిమళ్ళ సాయిశివరావుతో పాటు, నాదెండ్ల గ్రామానికి చెందిన ప్రముఖ సినీ నటుడు శివాజీ శొంఠినేని, యడ్లపాడు మండలం బోయపాలెం గ్రామానికి చెందిన ప్రముఖ సినీ దర్శకుడు వి.సముద్రలకు ఈ కమిటీలో స్థానం లభించింది. ఒకే ప్రాంతానికి చెందిన ముగ్గురు సినీ రంగానికి చెందిన ప్రముఖులకు రాష్ట్ర స్థాయి కమిటీలో ప్రాతినిధ్యం లభించడంతో నియోజకవర్గ పరిధిలోని గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. తమ ప్రాంత వాసులకు ఈ గుర్తింపు దక్కడం పట్ల స్థానిక గ్రామస్తులు, అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు

# అఖిల్ లెనిన్ టీజర్ విడుదల

## అక్కినేని అభిమానుల్లో ఉత్సాహం




అక్కినేని అఖిల్ హీరోగా తెరకెక్కుతున్న తాజా చిత్రం ’లెనిన్’పై ప్రేక్షకుల్లో ఆసక్తి రోజురోజుకూ పెరుగుతోంది. యువ దర్శకుడు మురళీకిశోర్ అబ్బూరు దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రంలో భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తోంది. ఇప్పటికే సినిమా అనౌన్స్‌మెంట్‌తో మంచి అంచనాలు ఏర్పడగా, తాజాగా విడుదలైన టీజర్ సినిమాపై మరింత హైప్ తీసుకొచ్చింది. ఈ సినిమా జూన్ 26న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో చిత్రబృం దం ప్రచార కార్యక్రమాలను వేగవ ంతం చేసింది. మరోవైపు అక్కినేని నాగార్జున సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టి 40 ఏళ్లు పూర్తి చేసుకున్న ప్రత్యేక సందర్భంగా, ’లెనిన్’ టీజర్‌ను విడుదల చేయడం అభిమానుల్లో మరింత ఉత్సాహాన్ని నింపింది. విడుదలైన టీజర్‌లో అఖిల్ స్టైలిష్ లుక్‌తో పాటు మాస్ ఎలిమెంట్స్ కూడా కనిపిస్తున్నాయి. ముఖ్యంగా ఆయన చెప్పిన డైలాగులు ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. మనోడు వస్తున్నాడు? నేను తప్పిపోయి రాలేదు.. మీ అందరినీ వెతుక్కుంటూ వచ్చా? అంటూ అఖిల్ చెప్పిన డైలాగులు సోషల్ మీడియాలో వైరల్‌గా మారుతున్నాయి. ఈ డైలాగుల్లో కనిపించిన యాటిట్యూడ్, స్క్రీన్ ప్రెజెన్స్ అభిమానులను ఆకట్టుకుంటున్నాయని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇక టీజర్ విడుదలపై నాగార్జున కూడా స్పందించారు. తనకు ఈ టీజర్ ఒక సర్‌ప్రైజ్‌లా అనిపించిందని ఆయన పేర్కొన్నారు. టీజర్ మొత్తం ఎంతో హాయిగా, ఆకట్టుకునేలా అనిపించిందని అభిప్రాయపడ్డారు. మంచి కమ్‌బ్యాక్ కోసం ఎదురుచూస్తున్న ఆయనకు ’లెనిన్’ మంచి మైలురాయిగా మారుతుందా అనే ఆసక్తి అభిమానుల్లో కనిపిస్తోంది. ఇప్పటికే విడుదలైన టీజర్ చూస్తుంటే సినిమాలో యాక్షన్, భావోద్వేగాలు, మాస్ అంశాలు సమపాళ్లలో ఉండబోతున్నట్లు సంకేతాలు కనిపిస్తున్నాయి. దీంతో జూన్ 26న విడుదల కానున్న ఈ సినిమాపై అక్కినేని అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.



Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printe d at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**